# తెలుగుజ్యోతి

తెలుగుకళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వతపత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*




'డూ డూ
డూ డూ'
బసవన్న
అయ్యగారికి
దణ్ణంపెట్టు
అమ్మగారికి
దణ్ణంపెట్టు

పాఠకులకు
సంక్రాంతి
శుభా
కాంక్షలు
— తె.క.స.


Non-Profit
Org.
Bulk Rate
US Postage
PAID

JANUARY 1987

# We May Not Be Legendary Yet . . .
# But We Will Be.

## WE ARE THE NEW APPLIANCE STORE IN QUEENS THAT OWES YOU EVERYTHING IT KNOWS.

We know which TV, which VCR, which refrigerator and telephone
will make your home or office more enjoyable.
And we can suggest the best to fit your very personal needs—110 or 220.
But most of all, we know the value of prices that are real.

So Step Into

**ATIF**

**ENTERPRISES**

& Choose Your

## WORLD CLASS APPLIANCE BUYING

ASK FOR BABU NARSIAH

70–20 35th Avenue, Jackson Heights, NY 11372
Mon. to Sun. 10:30 to 7:30 All Major Credit Cards Accepted
IN NY CALL: (718) 565–8574
OUT OF NY CALL TOLL FREE: 1–800–331–7503

---

Specializing in transfer of residence.

మీ ఎలెక్ట్రానిక్ అప్లయన్సెస్ నిమిత్తం సరసమైన ధరలకు
**శ్రీ నరసయ్య బాబు** గారిని
సంప్రదించండి.

'ప్రతి ఏటా సంక్రాంతికి చీర పెట్టాలి. అది కాక, నెలకు ఏభై రూపాయిలు జీతం ఇవ్వాలి.' ఈ ఒప్పందంమీద సీతమ్మ సరోజిని ఇంట పనికి కుదిరింది. ఇక సంక్రాంతి పది రోజులుందనగా సరోజిని ఆ రోజు భర్తకు, పిల్లలకు, పనిమనిషికి బట్టలు కొనాలనుకుంది.

ఆర్నెల్ల చంటిపాపను చంకన వేసుకుని, మూడేళ్ళ రవిని నడిపించుకుంటూ సాయంత్రం ఐదున్నర గంటలకు భర్త శ్రీనివాసరావుతో ఆమె బట్టల వేటకు బయలుదేరింది.

ముందు బోంబే డయింగ్, విమల్, మఫత్‌లాల్ వంటి పేరెన్నికగన్న డీలర్లవద్ద ఇంట్లో వాళ్ళందరికీ బట్టల ఎన్నిక పూర్తి చేసింది. చంటి పాపకు పాలకు సమయం కావడంచేత చిన్నగా ఏడుపు మొదలెట్టి, మెల్లగా ఏడుపును పెద్దది చేసింది. సరోజినికిఅప్పుడు గుర్తుకొచ్చింది, తను ప్రక్కావిడతో మాట్లాడుతూ ఆవిడింట్లో పాల సీసాను మర్చిపోయినట్టు. ఎలాగో తంటాలు పడి

## పనిమనిషికి చీర



పాప ఏడుపును కొంత మాన్పించగలిగింది.

"మన బట్టలు కొనడం పూర్తయింది. ఇక సీతమ్మకు ఏటా పెట్టే చీరే కొనాలి. మనం ఇక్కడ నుంచి ఓ ఫర్లాంగు దూరం నడిస్తే చిన్న షాపు వస్తుంది. అక్కడ చవకలో పనిమనిషికి చీరెలు దొరుకుతాయి. చాలామంది పనిమనిషి కోసం అక్కడే కొంటారుట. దానికి కూడా కొనిపడేస్తే బట్టల పని పూర్తవుతుంది. ఈ కాసేపూ పాపను ఎలాగో వూరుకోబెడతాను" అంది భర్తతో.

"అలాగే! త్వరగా ఆ పని కూడా పూర్తి చేయి" అన్నాడు శ్రీనివాసరావు అలసటతో కూడిన విసుగుతో.

ఫర్లాంగు నడిచాక ఆ బట్టల షాపు వచ్చింది. అక్కడ పాలసీసాతో తమకోసం ఎదురు చూస్తున్న పనిమనిషి సీతమ్మను చూసి ఆశ్చర్యంతో, "ఒ సేవ్! సీసాను ఎవరు పంపారే?" అంది సరోజిని.

"పక్కావిడింట్లో మీరు మర్చిపోయార్ట గదమ్మా! పాప పాలకోసం ఏడుస్తుంది. వెళ్ళి ఇచ్చి రమ్మనారమ్మ!" అంది సీతమ్మ.

"అది సరేకాని, మేము ఇక్కడ దొరుకుతామని ఎలా అనుకున్నావే?" అడిగింది సరోజిని.

"భలేదానివమ్మా! ఈవేళ నాకుకూడా చీర కొంటానన్నారు కదమ్మా! బజార్లో మిమ్మల్ని పట్టుకోడం కష్టం. మీ పని పూర్తయ్యాక మీరు తప్పకుండా నా చీరకోసం ఎలాగూ ఇక్కడకు వస్తారని తెలుసు. అందుకే తిన్నగా ఇక్కడకు వచ్చి మీకోసం ఎదురుచూస్తూ నుంచున్నాను" అంది సీతమ్మ.

సరోజిని పనిమనిషి మాటల్లో వున్న వ్యంగ్యాన్ని గ్రహించి, సిగ్గుతో కూడిన అవమానంతో కాసేపు మాట్లాడలేకపోయింది.

—రాంబాబు









నూతన సంవత్సర శుభాకాంక్షలు.

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సాహిత్య పత్రిక

సంపుటి 4. జనవరి '87 సంచిక 1



**THE TELUGU FINE ARTS SOCIETY, Inc.**

( A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION )

77 Hillcrest Avenue, Morristown, NJ 07960

తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1986-1988**

President
Dr. Rama K. Jonnada
(201)267-1764

Vice President
Mr. Ram Ammanamanchi
(718)565-7543

Secretary
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick NJ 08816
(201)821-4268

Treasurer
Ms. Nirmala Akkapeddi
(201)267-7424

**Committee Chairpersons**

Cultural
Mr. Chintalpati S. Sastri
(201)390-4037

Educational
Mr. Sankara Rao Polepalli
(201)445-3279

Literary & Public Relations
Dr. K. V. Rao
(718)886-4647

Philanthrophic
Ms. Mangala Gouri Manikonda
(201)297-7422

Social
Ms. Vijayalakshmi Chimmiri
(718)445-6098



*Editor*
Dr. Kidambi Raghunath
1, Woodlake Dr.
Piscataway, NJ 08854
(201)463-0876



**We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.**


ముఖచిత్రం :
"[illegible]"
[illegible]

## తొలిపలుకు: తె.క.స

తెలుగు జ్యోతులకు మూడేండ్లు నిండాయి. రకరకాల ఆకర్షణలతో జ్యోతి దినదిన ప్రవర్ధమానము చెందుతున్నది. ఈ నెల నుంచే మా ప్రశ్నలు. మా జవాబులు అనే శీర్షిక క్రింద మీ మీ సమస్యలకు చర్చావేదికను ప్రారంభిస్తున్నాం. 19వ పేజీ చూడండి. ఈ శీర్షిక మీకు ఉపయోగకరంగా ఉంటుందని ఆశిస్తున్నాం. 16వ పేజీలో ఈ నెల తెలుగు వేదిక క్రింద ఎన్నో ప్రకటనలు వచ్చాయి. ఈ అవకాశాన్ని పాఠకులు, సభ్యులు, వారి అభిమానులు సద్వినియోగపరుచుకుంటారని ఆశిస్తున్నాం. ఉగాది, త్యాగరాజ ఉత్సవాలు త్వరలో జరుపుతున్నాం. అదే విధంగా శ్రీ మహాదేవన్ త్రయం షో ఏర్పాటు కూడా త్వరలోనే ఏర్పాటవుతుంది. సభ్యులందరూ సభ్యత్వమును పునస్స్వీకరించవలసిందిగా కోరుతున్నాం.

ఇట్లు
రామకృష్ణ జొన్నాడ
(KR).

## విషయసూచిక ............INDEX :


1. పనిమనిషి కి చీర... కథ .... రాంబాబు ............ 3
2. తొలిపలుకు ............ 4
3. సంక్రాంతి సంబరాలు .. కే. సీతాదేవి ............ 5
4. జ్ఞానోదయం.. కథ.. కొండముడి శ్రీరామచంద్రమూర్తి - 6,7,8,9,10
5. 20 QUESTIONS ... KU RAO ............ 11
6. కుక్కపిల్ల.. పొట్టికథ... రక్తబంది నరసింహారావు ............ 12,13
7. క్రాంతివాణి .. గేయం.. వేదపతి గోపాలకృష్ణ ............ 13
8. సంక్రాంతి ముగ్గులు... శిరీష గొల్లి ............ 5,13,32
9. టిట్స్.. కథ.. దేవరకొండ గంగాధర రామారావు ............ 14,15
10. శృంగార తరంగిణి... మాడుగుల నాగఫణి శర్మ ............ 16
11. HINDU RELIGION.. VENKAT KANUMALLA ............ 17
12. వార్తలు ............ 18
13. YOUR Q'S & OUR A'S - NEW FORUM ............ 19
14. సంక్రాంతి గీతము.. తెలివేలు మంగశాస్త్రి ............ 20
15. సంక్రాంతి రథము.. బాల శాస్త్రి ............ 20
16. MATRIMONIAL SERVICE ............ 21
17. TELUGU STARS SHINE ............ 22
18. తెలుగు గజల్... సి. నారాయణ రెడ్డి ............ 23
19. సంక్రాంతి వల.. శనగన నరసింహస్వామి ............ 23
20. సంక్రాంతి కాంతి .. శ్రీ తెళ్ళ సుబ్బారావు ............ 23
21. పోలిక.. పొట్టికథ.. మనోహర రామశాస్త్రి ............ 24,25
22. PROBLEM OF THE MONTH .. KURAO ............ 25
23. షాక్.. కథ.. తెన్నేటి సుధ ............ 26
24. INSURANCE INFO.. DAMA VENKIAH ............ 27
25. వృద్ధులతో యుద్ధం.. విజయలక్ష్మి రామకృష్ణన్ ............ 28
26. మాయాలినోదం.. పట్టాభిరామ్ ............ 29
27. 1987 లో పండుగలు ............ 29
28. కట్టెలు కొట్టేసడు - గొడ్డలి... రావి కొండలరావు ............ 30
29. స్నేహమంటే... కాశీ రెంబరావు ............ 31
30. నీ ప్రేమల - యీ వేళ .... కిరణ్మయి ............ 31
31. లేకప్పునకై... శ్రీహర్ష ............ 32
32. ANSWERS TO QUESTIONS ............ 33


INDEX TO ADVERTISERS:


1. ATIF .. 2; JEWELS INDIA ... 3; MADRAS SARI CENTER .. 6; LAKSHMI PALACE .. 8; NEETHA CORALS .. 8; RK VIDEO ... 9; VRD SYSTEMS ... 9; KAMLA ... 10; DATAGURU ... 10; DELHI PALACE ... 11; INDIA BAZAR .. 13; STATE BANK OF INDIA .. 15; SKYLINE ... 16; VIJAYA RADHAKRISHNA .. 17; B&A SECURITIES ... 18; KRISHNA VEMPATY ... 20; EQUITABLE .. 20; GOOD CARE NURSING ... 22; PAUL RAJAN .. 22; FORTH MARKETING ... 23; BANK OF INDIA ... 25; RADHIKA S. NAGUBANDI ... 26; MURTHY MUKKAVALLI ... 28; SARI EMPORIUM .. 28; DAMA .. 29; CENTURY 21 .. 30; ALI .. 31; BANK OF BARODA .. 32; AIR INDIA .. 34, SAPNA SAREES .. 35; SAMRAJ . 36



**The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.**

# సంక్రాంతి సంబరాలు

“వచ్చిపోవమ్మ! మా యింటి పజ్జకీవు, పరమకల్యాణి! మా తల్లి! పౌష్యలక్ష్మి! అంటూ తెలుగు కవులు సంక్రాంతికి స్వాగతం పలికారు. మాసానాం మార్గ శీర్షోహం అని భగవద్గీతలో శ్రీకృష్ణపరమాత్ముడంతటి వాడు సెలవిచ్చాడు. అంటే మాసాలలో శ్రీకృష్ణుడు మార్గశిర మాసమని అర్థం. అటువంటి పుణ్యకాలంలో అరుదెంచిన పండుగ ‘సంక్రాంతి’. భోగి, సంక్రాంతి, కనుమ అనే ముచ్చటైన మూడు పేర్లతో అరుదెంచే సంక్రాంతి తెలుగువారికి పెద్ద పండుగ. మార్గ శిర మాసంలో ధనుర్మాసము ప్రారంభం నుండే సంక్రాంతి సందడి తెలుగునాట మొదలవుతుంది. పండిన పంటలతో తెలుగు వాకిళ్ళు పచ్చపచ్చగా వుంటాయి గనుక ఈ పండుగను తెలుగువారు అత్యుత్సాహంతో జరుపు కుంటారు.

ధనుర్మాసం మొదలయిన దగ్గర నుండి ఇంటింటా నిత్య కల్యాణం పచ్చతోరణంగా, ముఖ్యంగా గ్రామ సీమలు శోభాయమానంగా వుంటాయి. సూర్యోదయానికి పూర్వమే తెలుగింటి కన్నెపిల్లలు నిద్రలేచి ముంగిళ్లలో రంగవల్లులను రమ్యంగా తీర్చి దిద్దుతారు. ఈ రంగవల్లుల మధ్య గొబ్బెమ్మలను వుంచి పూజించడం మన సనాతన ఆచారం. శ్రీ మహావిష్ణువుకు ధర్మపత్నియైన గోదాదేవియే కాలక్రమంలో గొబ్బెమ్మగా రూపాంతరం చెందింది. గొబ్బెమ్మలను పసుపుకుంకుమలతోనూ, పుష్పాలతోనూ పూజిస్తారు. ఈ విధంగా గొబ్బెమ్మలను ధనుర్మాసంలో పూజిస్తే కన్నెపిల్లల కోరికలు నెరవేరి సర్వశుభాలు జరుగుతాయని ఒక నమ్మకం.

సంక్రాంతికి కొత్త అల్లుళ్లను ఆహ్వానించడం తెలుగువారి ప్రత్యేకత. బంధు మిత్రులతో ఆ రోజు ప్రతిఇల్లు సందడిగా వుంటుంది. సంక్రాంతి పండుగకు ముందు రోజు ‘భోగి’. భోగి పండుగ నాటి ఉదయాన్నే భోగిమంటలతో చలి కాచుకోవడ మంటే పిల్లలకూ, పెద్దలకూ బహు సరదా. భోగి పండుగ నాడు చిన్న పిల్లలకు ‘భోగి పండ్లను’ పోస్తారు. ఏడాది పొడుగునా చిన్నారులకు తగిలిన దిష్టి భోగి పండ్లు పోయడం వలన తొలగి పోతుందని ఆంధ్రుల విశ్వాసం. సంక్రాంతిని సంకురమని గ్రామీణులు వ్యవహరిస్తారు. సూర్య భగవానుడు మకర రాశిలోకి ప్రవేశించటం వలన సంక్రాంతిని మకర సంక్రమణమని వ్యవహరించడం తెలిసిందే గదా! సంక్రాంతినాడు స్వర్గస్థులైన పెద్దలకు తర్పణం వంటి కార్యక్రమాలు గావిస్తారు. బ్రాహ్మణులకు సంతర్పణలు జరుపుతారు. సంక్రాంతినాడు కూష్మాండ దానం సర్వ శ్రేష్ఠమైనదని పెద్దలు చెబుతారు. సంక్రాంతికి బొమ్మల కొలువు, పేరంటాలు తెలుగు ఆడపడుచుల ఆనందోత్సవాలకు మచ్చుతునకలు.

సంక్రాంతి పండుగ మరుసటి దినం వచ్చే పండుగ ‘కనుమ’. దీనినే జానపదులు ‘పశువుల పండుగగా’ వ్యవహరిస్తుంటారు. ఈ పండుగ నాడు విందు వినోదాలతో, రకరకాల పోటీలతో గడుపుతారు. ఏడాది పొడుగునా వ్యవసాయంలో తమకు తోడ్పడిన పశువుల ఎడ కృతజ్ఞతా సూచనగా ఈ పండుగనాడు రైతాంగం పశువులకు పూజలు చేస్తారు.



ముగ్గులు SIRISHA GOLTHI (16YRS)

వానల్లు
కురవాలి
వరి-చేలు
పండాలి
మాఅమ్మా
వండాలి
మాబొజ్జ
నిండాలి

మా
సంస్కృతీ
రక్షణే
తెలుగు
జ్యోతి
ఆశయం


## CORAL & JADE NOVELTY
## 80-35, 159TH ST., JAMAICA N.Y. 11432
### 22KT JEWELRY FROM MADRAS, DELHI & LONDON

BANGLES: GOLD, PEARLS, MEENA
EAR RINGS, PENDANTS RING SET
ALSO SETS IN PRECIOUS STONES
MANGALSUTRAS, VARIETY OF
JHUMKA EAR RINGS AND
**WEDDING SETS**

PRESENT PRICES FROM \$ 15.70 TO \$ 19.50 PER GM.

OM PENDANTS WITH LAXMI, DURGA
GANESH, HANUMAN, SAI BABA ETC.
BABY RINGS & CHAINS, GENT'S RINGS
ALL PURPOSE CHAINS, AND MANY
MORE TO CHOOSE FROM

**24 KT BANGLES & CHAINS**

ALL READY TO WEAR JEWELRY

### FASHION JEWELREY SETS (G.P)
WITH RICE SHAPE PEARLS, COLORED CUBIC ZIRCONIA, CRYSTAL SETS
SETS WITH SEMI PRECIOUS STONES & MANY NECKLACE DESIGNS
OVER 100 DIFFERENT KIND OF EAR RINGS TO CHOOSE FROM

OPEN 7 DAYS BY APPOINTMENT ONLY

**SHANTA BHAT** (718) 591 5154
APPROX. 3 MILES FROM HINDU TEMPLE, FLUSHING.

MAIL ORDERS ACCEPTED.

జ్ఞానమూర్తి తను కట్టుకొచ్చిన సిరుకావిరంగు ధోవతిని, బూడిద రంగు పొట్టి చేతుల చొక్కానూ ఆ చిలక్కొయ్యకు తగిలించి, తను కూడా సంచిలో పెట్టి రహస్యంగా తీసుకువచ్చిన బెల్‌బాటమ్ ప్యాంటునూ గురూ షర్టునూ ఒంటికేసుకున్నాడు.

విలాసంగా మెడచుట్టూ మఫ్లర్ చుట్టుకుని పైకి కొనతేలిన ముక్కుమీద కళ్ళజోడు సర్దుకుని. ఫ్రెంచి కట్ మీసాన్ని మరోసారి చేత్తో సవరించుకుని, యాంటీ రూంలో మంచి ప్లేయర్స్ హాల్లోకి చిరునవ్వుతో అడుగెట్టాడు.

"ఏం మార్చావు గురూ. వేషం!.. మీ అన్నయ్య చూసినా సరే. ఇప్పుడు నిన్ను గుర్తుపట్టలేడు." సత్యానంద్ ముక్కలు కలుపుతూ అన్నాడు.

శ్రీఫైవ్ కాలుస్తూ జోకర్ వస్తుందా లేదా అని ఆలోచిస్తున్న నరేంద్రనాథ్ ఆ మాట విని "వాళ్ళన్నయ్య కాదు. వాళ్ళావిడ చూసినా సరే ఇప్పుడు గుర్తుపట్టలేదు. బెట్". అన్నాడు.

"ఆడవాళ్ళ సంగతి చెప్పకు బ్రదర్! వాళ్ళవి గద్దకళ్ళు. మొగుడుగార్ని ఎన్ని వేషాలు మార్చినా వాళ్ళిట్టే పట్టేస్తారు" గున్నయ్యచెట్టి గొణిగాడు.

జ్ఞానమూర్తి టేబిలుదగ్గరకువచ్చి కూర్చున్నాడు. కాయిన్స్ ముందుపెట్టుకున్నాడు. వాళ్ళ మాటలను కేర్ చెయ్యనట్టుగా "పంచు గురూ తొందరగా. బ్యాంక్ రావడమో పోవడమో తేలిపోవాలి" అన్నాడు. ముక్కలు పంచాడు సత్యానంద్. ఆట ఒక్కోసారి కలుస్తోంది. ఒక్కోసారి పోతోంది. కలిసినవాడు కాఫీలు తెప్పిస్తున్నాడు పోయినవాడు ఏడవలేక. వెలిసిపోయిన నవ్వురంగు పెదాల మీదకు పూసుకుంటున్నాడు. అవతలివాడు డీల్ కొట్టినా. తను ఆల్ కౌంట్ ఇచ్చినా. జ్ఞానమూర్తి మాత్రం నిశ్చలంగా తన ఆట తను ఆడుకొంటున్నాడు. అతని ముందు కాయిన్స్ గుట్ట పెరుగుతోంది.

"ఎందుకు గురూ అంత సీరియస్‌నెస్– బ్యాంకు వస్తే ఎంత. పోతే ఎంత!" నరేంద్రనాథ్ అన్నాడు వ్యంగ్య కంఠంతో

"హస్తే హొంద. పోతే పంపు!" జ్ఞానమూర్తి నెమ్మదిగా అన్నాడు.

"వారానికోసారి వస్తావు. పంద ఇయ్యడమో తీసుకోడమో చేస్తావు. పందకుమించి ఆడవు. వచ్చేటప్పుడు ధోవతి కట్టుకుని వస్తావు. లోపలకు రాగానే ప్యాంటులోకి మారతావు. ఎందుకు గురూ ఈ మేకప్ అంటే మా అన్నయ్యొచ్చినా సరే నన్ను గుర్తు పట్టకుండా ఉండటానికి అంటావు. నీదంతా ఓ మిస్టరీ స్టోరీలా ఉందే!" అన్నాడు గున్నయ్య చెట్టి కూపీ లాగటానికి ప్రయత్నిస్తున్న ధోరణి బయట పడకుండా. ప్లేయర్స్ హాల్లో హడావిడి అంతకంతకూ ఎక్కువౌతోంది. నలుగురాడే టేబిల్స్ దగ్గర ఆరుగురు కూచుంటున్నారు. ఆటగాళ్ళు పీల్చి వదిలే సిగరెట్ల పొగ అగర్ బత్తీల పరిమళాన్ని ఆపోశన పడుతోంది. జ్యూక్ బాక్స్‌లోంచి సంగీతం రూపంలో సెక్స్ మత్తు వంచబడుతోంది.

గోడల మీద ఎనిమిదేళ్ళ ఓ ఆడపిల్ల గౌను అంచుల్ని ఎత్తిపట్టుకుని గౌనులోపలికి తొంగి చూసే ఆరేళ్ళ మగవెధవ బొమ్మా. ఓ నగ్నసుందరి కట్‌డ్రాయర్ని వెనకనుంచి లాగేస్తున్న కుక్కపిల్ల బొమ్మా. మారిపోతున్న ఇండియన్ కల్చర్‌కు గుర్తులుగా ఉన్నాయి.

జ్ఞానమూర్తి ఆ హాల్లోవున్నవారివేపు [illegible] చూశాడు. కళ్ళల్లో ఓ విషాద రేఖ —

"నరేన్–ఓ సిగరెట్టందుకో!"

"నువ్వు....నువ్వు .... సిగరెట్టు కాలుస్తావా!" ముగ్గురిలోనూ ఆశ్చర్యం.

పొగ లోపలకుపోయి జ్ఞానమూర్తి ఉక్కిరి బిక్కిరయ్యాడు. "ఓహో. ఇవ్వాళే నేమిటి ఇనాగరేషన్!" అన్న వాళ్ళ ప్రశ్నకు అవునన్నట్టుగా తలూపాడు.

"మిస్టరీ మరింత ఎక్కువౌతోంది మూర్తీ!" మళ్ళీ అన్నాడు గున్నయ్యచెట్టి. సమాధానంగా జ్ఞానమూర్తి కళ్ళు మూసుకున్నాడు. "ఇందులో మిస్టరీ ఏం లేదు. నా కథ. ఈ దేశంలో ఒక సామాన్యుడి కథ. అనుక్షణం బతుకుకోసం తపనపడే దిగువ మధ్యతరగతివాడి కథ."

జ్ఞానమూర్తి మాట్లాడుతున్నాడు. అతని మనసులోపల జీవ నాటకం దృశ్యాలు కదిలిపోతున్నాయి ఒకదాని వెంట మరొకటిగా.

"ఒరేయ్ జ్ఞానీ! పడమటి వేపు పల్లంలో సంగలం. గాబ తెగ పెరిగిపోతున్నాయ్‌రా. కూలీలిచ్చి పెట్టి రేపు పీకించే ఏర్పాటు చూడు!" పెద్దయ్య అధికార కంఠంతో అంటున్నాడు.

"నువు రేపు ఊళ్ళోనుండవా అన్నయ్యా!"

"లేదురా. ఎన్నాళ్ళనుంచో దుర్గ గుడికి వెళ్ళొద్దాం అంటోంది మీ వదిన. చిన్న వాళ్ళిద్దరూ సినిమా సినిమా అంటూ గొడవ చేస్తున్నారు. ఉన్న పంచెల్లో రెండు కొట్రు పట్టాయి. అందుకని అన్నీ పనులూ కల్సి వస్తాయ్ కదా అని. గూడు బండీ కట్టుకుని రేపు టౌనుకెళ్ళొద్దాం అనుకుంటున్నాను".

మొదటి దృశ్యం కరిగిపోయింది. రెండో దృశ్యం మొదలైంది.

"అది కాదండీ! మీ అన్నయ్యగారికేమో ఊళ్ళో పెత్తందారీ పనులు. మీకేమో పొలంలో మాత్రం గొడ్డు చాకిరీ. వాళ్ళ పిల్లలకేమో సినిమాలు. షికార్లూ. ఎగ్జిబిషన్లూ. అన్నీ కావాలి. కొత్తగా పెళ్ళి అయిన వాళ్ళం మనం. మనకు మాత్రం వంటింటి పొగే సాంబ్రాణి. గొడ్లపెంటే కర్పూరం. ఆయనగారి పెళ్ళానికి నెలకో కొత్త చీర కావాలి. నాకు మాత్రం మా పుట్టింటారే కొనిస్తుండాలి! బావుందండీ వరస...."

తను అన్నయ్య దగ్గరకు వెళ్ళాడు. అడిగేశాడు భయం భయంగా.

"అన్నయ్యా! డబ్బు కావాలి!"

"ఎందుకూ!" ఎందుకో తను నోరు విడిచి ఎట్లా స్పష్టంగా చెప్పడం!– పెద్దవాళ్ళతో! మళ్ళీ ఆయన అన్నాడు "ఒరేయ్ జ్ఞానీ! చెప్పేది జాగ్రత్తగా విను. జ్ఞానం కలవాడు డబ్బును ఖర్చుపెట్టడు. దాచుకుంటాడు. చక్కగా పొలంలో పనిచూసుకో.


# MADRAS SARI CENTER INC.

35-62 73rd Street, Jackson Hts., NY 11372
TELEPHONE: (718) 565-1202
By

**PADMINI KRISHNAMURTHY**

*Stockist in:*

- Kanchipuram & Dharmavaram Sarees
- Beautiful Japanese Polyester Sarees
- Corals, Jade, Pearls, Crystals etc.
- 24K Gold Coins, Bars, Bangles & Chains
- 22K Gold Jewellery—All Kinds

(Next to Udupi Restaurant)

# జ్ఞానోదయం

కొండముది శ్రీరామచంద్రమూర్తి



కష్టపడు. ఇంటికి రా. భోంచెయ్. విశ్రాంతి తీసుకో. మీ ఆవిడకు ఏం కావాలో మీ వదిన చూసుకుంటుంది. వీలయినంత వరకు కోరి కల్ని అదుపులో పెట్టుకోండి. ఉన్నంతలో సంతృప్తి పొందండి. అవసరాలంటావా, వాటి సంగతి నేను కనుక్కుంటాను. వాటి కోసమని డబ్బు వెంటపడకు. డబ్బు జబ్బు పట్టుకున్న తక్షణం నిన్ను సంతోష పెడుతున్నట్టే కనిపించి; అది నిన్ను బానిసను చేస్తుంది."

మూడో దృశ్యంలో రకరకాల మనుష్యుల జ్ఞానమూర్తిని అతలాకుతలం చేస్తున్నారు. "ఏమయ్యా అల్లుడూ! పెళ్ళయి మూడేళ్ళయింది. అమ్మాయి మెడలోకి ఒక్క బంగారు నగకూడా చేయించలేక పోయావేమిటోయ్? పైగా వ్యవసాయంమీద పెత్తనం అంతా నీదేనటకదా?" పిల్లనిచ్చిన మామ గారి చురక.

"ఏవిటోయ్. ఈ డ్రెస్సేవిటి- నువ్వేమిటి? నువ్వేమన్నా మీ ఇంటి పెద్ద పాలేరువా? కాస్త ఫాషనబుల్‌గా ఉండడం నేర్చుకోరాదూ?" చిన్నప్పుడు తనతో కలసి చదువుకుని- కలెక్టరవుదామనుకుని బిల్లుకలెక్టరుగా స్థిరపడ్డ స్నేహితుడి మందలింపు.

"ఏవండీ- ఇది విన్నారా? మా పద్మావత్తక్కయ్యలేదూ- దానిమొగుడు పల్లెటూళ్ళో వుండలేక ఉన్న కాస్త పొలమూ అమ్మేసి, పట్నంవెళ్ళి ఎరువుల కంపెనీ పెట్టాట్ట. పెట్టి ఇంకా రెండేళ్ళన్నా కాలేదు. అప్పుడే రెండంతస్తుల బిల్డింగు కొనేసుకున్నాట్ట. మనమూ పట్నం వెళ్ళిపోదామండీ!" భార్య శ్రీలక్ష్మి చెవిలో పోరు.

"ఒరేయ్ జ్ఞానీ! ప్రతి ఆదివారం సంత కెళ్ళి సరుకులు నువ్వే తీసుకురావాల్రా అబ్బీ!" అన్నయ్య సుగ్రీవాజ్ఞ.

"సరుకులుతెచ్చేటప్పుడే కాస్త కమీషను మిగల్చండి!" శ్రీలక్ష్మి సలహా.

"పట్నంలో తిరిగేటప్పుడైనా కాస్త నాజూగ్గా కనబడరా నాయనా!" స్నేహితుడి అభ్యర్థన.

"నాజూకులూ వద్దు. బంధాలూ వద్దు. మన హద్దుల్లో మనం ఉండాలి. అది మర్చిపోకు!" అన్నగారి మందలింపు.

"గాదెకింద పందికొక్కులా మీరుఉంట లేరుగానీండి. వారంలో ఒకరోజు పట్నంలో ఉండే అవకాశం వచ్చిందికదా. అక్కడ ప్రాక్టీసే ఆపుతారో. వ్యాపారమే చేస్తారో

---

## THE TELUGU FINE ARTS SOCIETY, Inc.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
77 Hillcrest Avenue, Morristown, NJ 07960

తెలుగు కళాసమితి

TELUGU FINE ARTS SOCIETY

### MEMBERSHIP APPLICATION FORM

19___ ( NEW/RENEWAL)

MEMBER: MR/MRS DR/MS ______________________
LAST FIRST

SPOUSE: MR/MRS DR/MS ______________________
LAST FIRST

CHILDREN/ DATE OF BIRTH ______________________

ADDRESS: ______________________
NO./STREET/APT.NO.

______________________
CITY/STATE/ZIP CODE

PHONE: ______________________

OCCUPATION: ______________________
MEMBER'S SPOUSE'S

I DO NOT HAVE ANY OBJECTION TO PUBLISH MY NAME/SPOUSE'S NAME/ CHILDREN'S NAMS/CHILDREN'S AGES/ADDRESS/PHONE No/MY OCCUPATION/ SPOUSE'S OCCUPATION IN YOUR ANNUAL MEMBERSHIP DIRECTORY.

(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

DATE_______________ SIGNATURE_______________

MEMBERSHIP: ( ) LIFE $100 ( ) FAMILY $18./YR.
( ) SINGLE $12/YR. ( ) STUDENT $6/YR.

CHILDREN ABOVE 18 YEARS AND WORKING SHOULD OBTAIN SEPARATE MEMBERSHIP.

PLEASE MAIL CHECKS WITH THE APPLICATION FORM TO, TFAS
c/o Ms. Nirmala Akkapeddi, 40 Whitewood Drive, Morrisplains, NJ 07950. Phone: (201) 267-7424

Children of the members automatically becomes members of the TELUGU YOUTH ASSOCIATION.

---

This is the time of the year that you renew your membership and get Telugu Jyothi uninterruptedly. Please let us know any changes in your address. Our Advertising rates are as follows: Full page (12 Mos.) $ 300; ½ Page (12 Mos.) $175; ¼ page (6 Mos.) $100. Please inform your acquaintances about our magazine and make it grow. Your cooperation's very much appreciated.

Editorial Committee:
Dr. Kidambi Raghunath, Dr. K.V. Rao, Dr. K.V.R. Chary, Mr. Laxminarayana Janginala, Mr. Mahesh Saladi.

రాళ్ళు తీసుకురావడం మర్చిపోకండి!" శ్రీలక్ష్మి అర్థింపు.

"కష్టపడ్డవాళ్ళకు నాలుగురాళ్ళు మిగలవు గాక మిగలవు. మీ ఆవిడ బ్రాకెట్టాడమంది కదా. కనీసం చీట్లాటైనా నేర్చుకో. వెయ్యి కలిస్తే చెట్టంతెత్తు కెదగొచ్చు!"

"అమ్మో! పేకాటే!"

"ఏం ఇదేం దొంగతనం కాదు. లంజరికం కాదు. అదృష్టానికి సవాల్! నీ డబ్బులు పెట్టుకు నువ్వాడుతావు. వస్తే నువ్వూ నీవాళ్ళు సుఖపడతారు. పోతే. నీకు తప్ప మరొహరికి బాధలేదు!" గీతోపదేశంతో చివరి దృశ్యం ముగిసింది. అప్పటికి జ్ఞానమూర్తి ఓ బ్యాంకు గెల్చుకోవడం కూడా పూర్తయింది. లేచి నిలబడ్డాడు.

"కూర్చో గురూ! మరో బ్యాంకు ఆడదాం?" సత్యానంద్ అడిగాడు.

"టేబిల్ ఎత్తేయ్! మనవాడితో కలిపి ఇవాళ నేనూ బయటకు వెళ్తున్నా!" నరేంద్రనాథ్ తానూ లేస్తూ అన్నాడు.

"ఇవ్వాళ మా ఆవిడ తొందరగా రమ్మంది ఇంటికి!" గున్నయ్యచెట్టి తానూ లేచి నిలబడ్డాడు.

మునిసిపాలిటీ వారి మురుగు కాల్వమీద నుండి మురిగిపోయిన వాసన నల్దిశలా వ్యాపిస్తోంది. ఆ వాసనను భరించలేక దోమలు కూడా కుయ్యో మొర్రోమంటూ ఏడుస్తున్నాయి. రోడ్డు మీద గతుకుల్లో నిల్చిన నీళ్ళల్లో చంద్రుడు ముక్కలవుతున్నాడు. గతుకులరోడ్డును పెద్దగాపట్టించుకోకుండా. దోమలను లెక్కచెయ్యకుండా. మురుగువాసనకు ముక్కు మూసుకోకుండా సత్యానంద్. నరేంద్రనాధ్. జ్ఞానమూర్తి ఆ రాత్రి పదిగంటల వేళ క్లబ్బు నుండి బయటపడి మాట్లాడుకుంటూ నడుస్తూ పోతున్నారు. ఇద్దరేమో తమ ఇళ్ళకు. ఒక్కడు లాడ్జికి.

"ఏం సంపాయించినా నలభై ఏళ్ళలోపే సంపాయించాలి. నీ కిప్పుడే ముప్పై నిండాయనుకుంటాను" అన్నాడు నరేంద్రనాథ్ ఉపోద్ఘాతంగా.

"నీచంటూ నీకు కొంత విల్వ వుండాలి. మొదటి వెయ్యీ సంపాయించు. తర్వాత అదే పిల్లల్ని పెడుతుంది!" సత్యానంద్ వంతపలికాడు నరేంద్రనాధ్ మాటలకు.

"డబ్బు వుంటేనే జీవితంలో నువ్వు సుఖపడేది. డబ్బు వుంటేనే నీ భార్య నిన్ను గౌరవించేది. డబ్బున్న అల్లుణ్ణే మామగారు సరిగా చూసేది! ఇది తెలుసు కాబట్టే మీ అన్నగారు కాళం చెవులు తన [illegible] చేయిస్తున్నాడు!"

"ఇహమీదట చెయ్యకూడదని నిశ్చయించుకున్నాను!" జ్ఞానమూర్తి కంఠంలో ఒక దృఢనిశ్చయం.

"అది ఒకటే చాలదు. ముందుగా ఓ వెయ్యిరూపాయలుఅడుగు. ఆవెయ్యిరూపాయలకు పిల్లలెన్నెట్టాపుట్టిస్తామో చూడు!"

"అట్లాగే!"

జ్ఞానమూర్తి అకస్మాత్తుగా వెయ్యి రూపాయలు అడగడం చూసి. పెద్దయ్య ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవి చేశాడు "అంత డబ్బు ఇప్పుడెందుకురా జ్ఞానీ?"

"కారణం చెప్పాలా?"

"అంత అవసరం. నాకు తెలియని అవసరం. ఇప్పుడేమొచ్చిందని?"

"వ్యాపారం చేద్దామనుకుంటున్నాను!"

"వ్యవసాయం అంటే భూమితల్లిని నమ్ముకోవడం. వ్యాపారం అంటే సాని దాని షోకులకు మోసపోవడం!"

"ఈ వెట్టి చాకిరీ నేను చెయ్యలేను. ఈ గొర్రెతోక బతుకు నేను బతకలేను. నాకు వ్యాపారం చేద్దామని వుంది — పెద్దవాణ్ణి కావాలని వుంది. అందుకు డబ్బు కావాలి!"

"డబ్బియ్యకపోతే....?"

"నా వాటా నాకు పంచిపెట్టండి. దాన్ని డబ్బుగా మార్చుకుంటాను!"

పెద్దయ్యకు ఆ మాట విని కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. "అంతమాటనకురా!" అంటూ అయిష్టంగానే వెయ్యి రూపాయలూ పెట్టెలోంచి తీసి ఇచ్చాడు.

ఆ వెయ్యి రూపాయలూ తీసుకుని జ్ఞానమూర్తి. నరేంద్రనాథ్ దగ్గరకు పరుగెత్తుకుంటూ వచ్చాడు. "ఇదిగో నువ్వడిగిన డబ్బు. ఇప్పుడు పిల్లల్ని పెట్టించు!"

"దానికైనా యోగం వుండాలిరా నాన్నా!" సత్యానంద్ పుల్లవిరుపుగా అన్నాడు.

"ఆ యోగం వుందో లేదో. మీ గురువుగారి దగ్గరకు ఇతణ్ణి తీసుకుని వెళ్ళకనుక్కుంటే...."

"బాగానే వుంటుంది." నరేంద్రనాథ్ మాటలకు సత్యానంద్ తలూపాడు.

ముగ్గురూ కలిసి నాడీ జాతకాలు చూసే పండిత పరమేశ్వరశాస్త్రి దగ్గరకు వెళ్ళారు.

"ఆయన దగ్గర వున్నది కేరళనాడి. అందులో నీ పేరు. వూరూ చూసి నువ్వు దంగై పోతావు!" సత్యానంద్ కంఠంలో తన గురువుగారి గొప్పదనం గురించిన గర్వం తొణికిసలాడింది. గురువుగారు పూజలో ఉన్నారని వాళ్ళను ముందుగదిలో కూచోబెట్టారు ఆ ఇంటివాళ్ళు. లోపల అమ్మవారి ముందు పద్మాసనం వేసుకుని కూచుని ఉన్నాడు పరమేశ్వరశాస్త్రి. నొసట విభూతి రేఖలు. కళ్ళు ఎర్రగా ఉన్నాయి. చేతులెత్తినపుడల్లా కరకంకణాలు ఘల్లుమంటున్నాయి. పెద్ద బొజ్జ. బొజ్జకు వక్షస్సుకు మధ్య ఉన్న గుంటలో కుంకుమబొట్టు. పట్టు సీతాంబరంలో పండినజుత్తులో. దండకు చుట్టిన నల్లని తాయెత్తులో. పండిన పెదవుల్లో. వేళ్ళకు పెట్టుకున్న దశావతారాల ఉంగరాల్లో ఆయన విలక్షణంగా ఉన్నాడు. భయంగా వున్నాడు. తాంత్రిక వృక్షం పూచిన రక్తవర్ణ పుష్పంలా ఉన్నాడు.

ఆయనకు అతి దగ్గరగా గున్నయ్యచెట్టి కూచుని ఉన్నాడు. గున్నయ్యచెట్టి అరచేతిలో రెండు వంద రూపాయల నోట్లు ఉన్నాయి.

"అవి చాలవురా. చెట్టీ!" అన్నాడు పండితశాస్త్రి బొంగురు కంఠంతో.

"వివరాలన్నీ చెప్పాను. అవి చిలకపలుకుల్లాగా పలకడానికి ఈ డబ్బు చాలా" అన్నాడు చెట్టి ధూర్తస్వరంలో.

"నీ పథకం పారితే ఎన్నో వేలు లాభం నీకు!"

"అప్పుడు మరో నూటపదార్లిచ్చుకుంటాంలెండి!"

"అయితే వాళ్ళను పంపించు!"

చెట్టి పక్కకు తప్పుకున్నాడు. గంట మోగింది. ముగ్గురూ లోపలకు అడుగెట్టారు.


LAKSHMI PALACE
HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

WE CARRY:

* GROCERIES
* SAREES
* SMALL ELECTRICAL 110/220 VOLTS APPLIANCES
* JEWELERY & 24 KT. GOLD

VIDEO RENTALS IN HINDI, TAMIL, TELUGU, KANNADA, MALAYALAM, PUNJABI AND BENGALI MOVIES AT ATTRACTIVE RATES.

WE HAVE THE LATEST MOVIES.

STORE HOURS: WEEKDAYS 5-8 P.M. SAT. 12-6 P.M. SUN. 12-5 P.M

(201) 227-3564



CORALS, PEARLS , JADE , CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 718-779-2947
34-36 , 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

సత్యానంద్. నరేంద్రనాథ్. కళ్ళతోనే పండితశాస్త్రిని ముందుగా పలకరించారు. సాష్టాంగ దండప్రణామం చేశారు. జ్ఞానమూర్తిచేత చేయించారు.

జ్ఞానమూర్తిని చూడగానే "నువ్వుగదూ నాడి జాతకం కోసం వచ్చింది? తెలుస్తోందిలే నీ పేరు ఫలానా.. అవునా? . నీ తండ్రి పేరుఇదిగో-ఇక్కడుంది!! ఫలానా ఊళ్ళో పుట్టావుకదూ? ఇదిగో ఇక్కడుంది నీ జాతకఫలం! సరిగా నీకు ముప్పై దాటి ముపై ఒకటి వచ్చేసరికల్లా నీదశే మారిపోతుంది. ఎంతోడబ్బు కళ్ళ జూస్తావు. నీ చేతుల్లో నుంచి డబ్బు నీళ్ళలా ప్రవహిస్తుంది!"

"ఇంకా వివరాలు చెప్పండి గురూజీ!" జ్ఞానమూర్తి అతనిముందు తాంబూలంలో మూటవవార్లు పెట్టి, రెండు చేతులూ కట్టుకుని అడిగాడు.

"ఈ మూట వవార్లలో వంద రూపాయలు నువ్వు పేకాటలో గెలిచిన డబ్బు!"

పరమేశ్వరశాస్త్రి శక్తిచూసి జ్ఞానమూర్తికి నోటమాట రాలేదు. "ఇంటినుంచి తెచ్చిన డబ్బును తొలివిడతగా పేకాట చోటనే ఖర్చుపెట్టు. దాని ఫలితం గమనించు!"

గురూజీ చెప్పినట్టే చేస్తానని పట్టు పట్టాడు జ్ఞానమూర్తి.

"అయితే ఒక పని చెయ్. పేకాటలో ఖర్చు పెట్టకు- టేబిల్సు దగ్గర ఖాయంకులయిపోయినవాళ్ళకు టెంపరరీగా అప్పులు పెట్టు. గంటకు నూటికి పది రూపాయలు వడ్డీ వసూలు చెయ్. వాళ్ళ వాచీలో, ఉంగరాలో తాకట్టుపెట్టుకో. అసలు ప్లస్ వడ్డీ నీకు జమరాగానే వాళ్ళ వస్తువులు వాళ్ళకు తెల్లారేసరికి తిరిగి ఇచ్చేసెయ్!"

వాళ్ళ సలహా అమలులో పెట్టి ఆ ఒక్క రాత్రి వెయ్యి రూపాయలు అసలు అసలుగా ఉంచుకుని నాలుగు వందల పైనే సంపాదించగలిగాడు జ్ఞానమూర్తి. ఆ సంతోషంలో తనస్నేహితులు ముగ్గురికీ మర్నాటి ఉదయం ఓ త్రీస్టార్ హోటలులో పార్టీ చేశాడు.

పెసరట్టూ ఉప్మా అల్లం పచ్చడి కాంబినేషన్‌లో తింటూ సత్యానంద్ అన్నాడు

"కలసొచ్చేకాలానికి నడిచొచ్చే కొడుకు పుడతాడని సామెత. నీ స్టార్ ఇప్పుడు రెయిజింగ్‌లో వుంది. ఒక పని చెయ్ గలవా?"

"ఏం చెయ్యాలో చెప్పు గురూ—నువ్వు చెప్పడం, నేను చేసేయడం అంతే! మంచి ఉత్సాహంతో వున్నాడు జ్ఞానమూర్తి. ఊపులో అన్నాడు ఆ మాట.

"మేం ముగ్గురం తెలుగునాడు ఇండస్ట్రీస్ అని ఓ కంపెనీ పెట్టాం. నువ్వూ అందులో షేర్లు తీసుకోరాదూ? వచ్చే సంవత్సరానికే డివిడెండ్ పంచిపెట్టాలని మా ప్రయత్నం. అయినవాడివికదా, నువ్వూ బాగుపడాలన్నది మా వుద్దేశ్యం- ఆ తర్వాత నీ యిష్టం!" గున్నయ్యచెట్టి చాలా జాగ్రత్తగా ఆచితూచి మాట్లాడాడు.

"ఎంత కావాల్సివస్తుంది డబ్బు?"

"నలభై వేలయితే డైరెక్టరు కావచ్చు!"

"నలభై వేలేం ఖర్మ. యాభై వేలు కావాల్సినా నిముషంలో తెస్తా!" జ్ఞానమూర్తి మహోత్సాహంలో ఇంటికి వెళ్ళిపోయాడు.

అతను వెళ్ళిపోయిన తర్వాత నరేంద్రనాథ్ అన్నాడు—మిగిలిన ఇద్దరితో "ఫ్రెండ్స్! అతను తెచ్చే దాంట్లో నాకు ఫిఫ్టీ పర్సెంట్ అయినా కావాలి!"

"అయితే మా ఇద్దరికీ చెరో వన్‌ఫోర్తు షేర్ అన్నమాట! అన్యాయం బ్రదర్!!" గున్నయ్య చెట్టి గునిశాడు.

"షేర్ల సంగతి తరవాత.ముందు వాణ్ని డబ్బు తేనీండి!" సత్యానంద్ వివాదాన్ని సర్దుబాటు చేశాడు.

తన వెయ్యి రూపాయలూ తెచ్చి తనకిచ్చేసిన తమ్ముణ్ణి చూసి మెచ్చుదలగా అన్నాడు పెద్దయ్య.

"పాడు చేస్తావనుకున్నానురా. ప్రయోజకుడవైనావు. నాకు చాలా సంతోషంగా వుంది!"

"నీ అసలు నీకు ఇచ్చేస్తానన్నాను ఇచ్చేశాను. ఇప్పుడు దానిమీద వచ్చిన లాభం ఇదిగో! నీ వాటా" అంటూ రెండు వందలు ఆయన చేతిలో పెట్టాడు జ్ఞానమూర్తి.

"ఒక్క రాత్రికి నాలుగు వందలా నీకు లాభం? ఏం వ్యాపారం రా అది?" ఆశ్చర్యంతో అడిగాడు పెద్దయ్య.

"నా వ్యాపారం సంగతి నీకెందుకు గాని అన్నయ్యా! ఇప్పుడు చూశావుగదా నా ప్రయోజకత్వం? నీ వ్యవసాయం నీది. నాకా వ్యవసాయం వద్దు. నా వ్యాపారం నాది. నా వ్యాపారం నీకు వద్దు. అంచేత వాటాలు పంచేసెయ్. నేను పట్నం వెళ్ళిపోయి నా బ్రతుకేదో నేను బ్రతుకుతా!"

ఈసారి ఏమనడానికి పెద్దయ్యకు నోరు రాలేదు. "వెళ్తాను, వెళ్తాను అనే వాణ్ని ఎందుకూ ఆపడం?" అన్నదాయన భార్య పరుషంగా.

"అవును. వెళ్తాం. బాగుపడతాం!" అన్నది శ్రీలక్ష్మి ధీమాగా.

"సరే- ఆస్తి పంపకాలు ఎందుగ్గానీ. నీ వాటాకు ఎంత డబ్బు కావాలో చెప్పు! మీ వదిన ఒంటిమీదున్న బంగారం తీసుకు వెళ్ళు పొలానికి ప్రత్యామ్నాయంగా!" అన్నాడు పెద్దయ్య బాధగా.

నిమిషంలో బంగారం డబ్బుగా రూపం మార్చుకుంది. ఆ డబ్బు షేర్లుగా మారింది. తెలుగుదేశం ఇండస్ట్రీస్ అంటూ బోర్డున్న బిల్డింగులోకి కార్లూ, లారీలూ రావడం పోవడం ఎక్కువైంది. "డైరెక్టరుగారు.... డైరెక్టరుగారు!" అంటూ జ్ఞానమూర్తికి అందరూ నమస్కారాలు చేయడం మొదలు పెట్టారు. నమస్కారాల మైకంలో పంతకాల సంగతే మర్చిపోయాడు జ్ఞానమూర్తి. ఒకరోజున ప్లేయర్స్ హాలు యజమానే స్వయంగా అతని దగ్గరకు వచ్చాడు.

"మీకు అభ్యంతరం లేకపోతే మీ షేర్లు నేను కొనుక్కుంటాను. ఇరవై అయిదు శాతం లాభానికి వాటిని మీరు అమ్మగలరా?"

షేర్ల ధర పెరిగిందనగానే జ్ఞానమూర్తి సంతోషానికి అవధి లేకుండాపోయింది. మిత్రత్రయం దగ్గరకు వెళ్ళి ఆ సంగతి చెప్పాడు. "అమ్మేయమంటారా?"

"వద్దు వద్దు" వాళ్ళు కలవర పడ్డారు. "ఇంకా ధర పలుకుతుంది. ఈ వ్యాపారం నచ్చకపోతే. అప్పుడు ఆలోచిద్దువుగాని అమ్మే సంగతి!" జ్ఞానమూర్తిని అవతలకు పంపించేసి ముగ్గురూ ఒకరివేపు ఒకరు చూసుకున్నారు.

"వాడెందుకు కొంటాన్నాడట్ట ఆ షేర్లు? నరేంద్రనాథ్ అడిగాడు [illegible]ంగా.


Professional Quality Transfer of VIDEO TAPE through

**DIGITAL SYSTEM**

(From PAL (for India/Pakistan) to NTSC (for U.S./Canada) or NTSC to PAL)

FREE PICK-UP and FREE DELIVERY DOOR-TO-DOOR ANYWHERE IN THE U.S./CANADA AT NO EXTRA CHARGE.

Transfer done at very competitive rates.

NO FLICKERING • NO COLOR DROP • COPY AS GOOD AS THE ORIGINAL




Ask for Sam

**R.K. VIDEO DUB INC.**

60-15 Roosevelt Ave., Woodside, N.Y. 11377

CALL TOLL FREE 1-800-851-8514 (Outside N.Y. State)

IN N.Y. STATE, CALL

(718) 639-2881 • (718) 779-5144 • (718) 429-2757

IN CANADA, CALL TOLL FREE 1-800-263-8181

Ask for Rita or John

IN FLORIDA, CALL (305) 372-9443



VRD SYSTEMS

CONSULTANTS

SPECIALIZES IN

IMS
CICS
IDMS

13 AGATHA DRIVE
EDISON
NEW JERSEY 08817
(201) 287-2189

"మనం ముగ్గురం వాడికే [illegible] ఉన్నాం గదా? ముందు వాడి షేర్లు కొనేసి డైరెక్టరై పోయి. అటు కంపెనీ పరంగాను, ఇటు బయటా మనమీద వొత్తిడి తీసుకు వచ్చి కంపెనీని స్వంతం చేసుకుందామని అయి వుంటుంది వాడి ప్లాను!"

"వాడే డైరెక్టరయితే. షేర్ల పేరు చెప్పి మనస్తో జ్ఞానమూర్తిని చేసిన మోసం నిమిషంలో బయటపడుతుంది." గున్నయ్యచెట్టి మొహంమీద చెమటపట్టింది.

"అయితే ఇప్పుడేంచెయ్యడం?" సత్యానందం ప్రశ్న.

"షేర్లులేదూ. గాడిదగుడ్డులేదు. మొత్తం బిజినెస్ వైండప్ చేయించేద్దాం! బోర్డు మార్పించేద్దాం! ఐపీ పెట్టేద్దాం" నరేంద్రనాథ్ సలహా చెప్పాడు

"మన పీకల మీదకు ఏమీ రాదుకదా?" చెట్టి కంఠం వణికింది.

"మనకున్న ఆస్తిపాస్తులు మన వంటి మీద ఈ బట్టలేకదా! డోంట్ ఫియర్! బాకీలవాళ్ళకు జ్ఞానమూర్తి ఆస్తి వుందిగా దానిమీదకు పోతారు! మనం సేఫ్!"

కంపెనీ లిక్విడేషనుకు వాళ్ళ ప్రయత్నాలు వాళ్ళు రహస్యంగా చేస్తున్న సమయంలోనే పెద్దయ్య జ్ఞానమూర్తి దగ్గరకు వచ్చి "తమ్ముడూ. మీ వొదిన తన వంటి మీద నగలువొల్చి ఇచ్చినప్పట్నుంచీ.ఆస్తి క్షీణించింది, నగలూ పోయినయ్. అవి ఒకటే ఇదై పోతోందిరా. ఇంట్లో కాంతే కరువై పోయింది.నువ్వేం అనుకోకపోతే నీ వాటా నాకు దఖలు పర్చేసెయ్! ఆ రాయికాలు దాని మొహాన కొత్తేసన్నా... కనీసం ఆగుతయ్యేమో!" అన్నాడు తల వొంచుకుని.

"ఆరోజే చెప్పాను కదన్నయ్యా తీసేసుకోమని. నువ్వే వద్దన్నావ్!" అన్నాడు జ్ఞానమూర్తి పెద్దయ్య తెలివితక్కువను ఎత్తి చూపుతున్నట్టుగా. పెద్దయ్య అడిగినట్టుగానే తన వాటా ఆస్తిని ఆయనకు రాత కోతలతో దఖలు పర్చేశాడు.

ఆ ఆస్తి అటు పోయింది. ఇటు కంపెనీ మూతపడింది. అప్పులవాళ్ళు అతని చుట్టూ మూగడం మొదలెట్టారు. నరేంద్రనాథ్ కోసం ప్రయత్నిస్తే అతని జాడ కనిపించలేదు. సత్యానంద్ ఇలు తాళం వేసి వుంది. గున్నయ్యచెట్టి తీర్థయాత్రలకు వెళ్ళినట్టు తెలిసింది. మోసపోయిన జ్ఞానమూర్తి హృదయం భగ్గుమంది. ముందుగా పండిత పరమేశ్వరశాస్త్రి దగ్గరకు వెళ్ళాడు. "నేనేం చెప్పాన్రా నీకు? నీ దశే మారిపోతుంది. ఎంతో డబ్బు కళ్ళ జూస్తావు. నీ చేతుల్లో నుంచి డబ్బు నీళ్ళలా ప్రవహిస్తుంది అన్నాను కదూ. అట్లాగే జరగలేదూ—ఓరి వెర్రినాగన్నా! ఈ లోకంలో చిన్న చేపను పెద్దచేప మింగుతుంది. అమాయకుల్ని తెలివిగలవాడు మోసగిస్తాడు. డబ్బు కోసం ఎవడిప్రయత్నం వాడు చేస్తాడు. ఆ వేటలో పరుగు పందెంలో. ఎవడి విజయం వాడిది. ఎవడి పతనం వాడిది. ఈ మనీ కల్చర్‌లో అయ్యో అన్నమాటకే ఆస్కారం లేదు. వెళ్ళు.... వెళ్ళు....!"

ఆ మాటలతో మాడు బొప్పికట్టినట్టయింది జ్ఞానమూర్తికి. జవాబు చెప్పలేక. దిగాలుపడ్డ మొహంతో ఇంటికి తిరిగి వచ్చాడు. లోపలికి వచ్చిన జ్ఞానమూర్తికి ఏడుస్తున్న శ్రీలక్ష్మి. ఆమెను ఓదారుస్తున్న పెద్దయ్యా కనిపించారు. "ఊరుకో తల్లీ! ఊరుకో! మనవాణ్ణి మోసం చేస్తున్నారని కర్ణాకర్ణిగా వినే ఆ పొలం నా పేరు మీద రాయించేసుకున్నాను. అదే మిగిలింది ఇప్పుడు మనకు!! నీ మొగుడితో చెప్పమ్మా ఇదివరకు లాగానే వాణ్ణి పొలంమీదనే బతకమని!! వ్యవసాయం చేసుకునేవాడు ఆ తల్లిని కాదని. వ్యాపారం షోకులకుపోతే ఆ భూదేవికి కోపం వస్తుందని. అది మనకు మంచిది కాదనీ స్పష్టంగా చెప్పు!"

తల వంచుకుని పెద్దయ్య దగ్గరకు వచ్చి అన్నాడు జ్ఞానమూర్తి— "నిజమే అన్నయ్యా! కన్నతల్లిని కాదన్నవాణ్ణి మరే సవతల్లీ ముద్దు పెట్టుకోదు! డబ్బు కోసం పరుగులు తీస్తే బోల్తాపడడం తప్పదు!!!"

పెద్దయ్య నవ్వాడు అర్థవంతంగా. తమ్ముణ్ణి ఆప్యాయంగా దగ్గరకు తీసుకున్నాడు. ●


WE DELIVER THE BEST IN THE BUSINESS!

Hayes · IBM · HERCULES · EPSON · PCjr. · PGS · apple · COMPAQ · AMDEK · QUADRAM CORPORATION · OKIDATA · WANG

SPECIAL SALE ON DEMO UNITS

LATEST IBM-PC AT IN STOCK

(Our prices are the lowest in New York)

DON'T COMPROMISE: COME TO THE SPECIALISTS!

We Will Write Programs To Meet Your Business Needs.

PERIPHERALS: • MONITORS — all brands • PRINTERS • DISK DRIVES • MODEMS

SOFTWARE: • ACCOUNTING • EDUCATIONAL • MEDICAL • GAMES • TRAVEL AGENCY

DATAGURU

75-23 Broadway, Elmhurst, N.Y. 11373 (718) IBM-6100


బస్సు కండక్టరు : నీవు పొట్టిగా వున్నావని సగం టిక్కెట్టిమ్మంటే ఇస్తాననుకున్నావా? అదేం కుదరదు. పైగా గడ్డము మీసాలు కూడా వచ్చాయి నీకు.

పొట్టి ప్రయాణీకుడు : అయితే మీ బస్సుకు నా గడ్డం,మీసాలే బరువయ్యాయా ఏమిటి?

PLEASE RENEW YOUR MEMBERSHIP FOR 1987.


KAMALA ENTERPRISES

INDIAN GROCERY STORE

(ROUTE 27)

251 FRENCH STREET

NEW BRUNSWICK, N.J. 08901

(201) 246-8262

Y.S. MURTHY

- Full Line Of Indo-Pak And West Indies Groceries
- Gold (Bangles, Coins & Chains)
- Jewelry (Semi-Precious Stones, Crystal, etc.)
- Sarees
- Video Movies (Tamil Telegu,
- Malayalam & Hindi Movies For
- Rent From $1.00 A Day
- Fresh Vegetables Every Week Including Karive Paku

కరివేపాకు

OUR PRICES CAN'T BE BEAT

CHECK OUT OUR "SALE PRICES" ON SELECTED ITEMS EVERY WEEK.

- ASK FOR OUR MONTHLY PAYMENT PLAN AT NO INTEREST.

OPEN SEVEN DAYS A WEEK

RAIN OR SHINE

STORE HOURS:

MONDAY THRU FRIDAY 10 A.M. TO 8:30 P.M.

SATURDAY & SUNDAY 8:00 A.M. TO 8:30 P.M.

Conveniently Located

Youth Forum — K.V.Rao

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum, every month 20 interesting questions will be asked and answers provided elsewhere in this issue. This month, the subject, is about our body.

1. Does the heart ever take any rest in the living person ?
2. How many bones are there in the human body ?
3. What is the commonest cause of deafness ?
4. What two organs continue to grow even when a person is old ?
5. Name two organs/tissues which receive both arterial and venous blood.
6. Name a few 'no blood supply' tissues of the body.
7. Which is the heaviest organ of the body ?
8. What is 'phocomelia' ?
9. Name the 5 essential sensations with which man is born.
10. Which is longer - arm-span or height of the person ?
11. How much kidney do you need for survival (like ½ or ¼ etc) ?
12. Where are the kidneys in relation to navel ?
13. Name the six instincts with which man is born.
14. Name the most disabling disability with which man can ever suffer.
15. People live longest in ........... Where ?
16. Which is the vestigeal organ of the body ?
17. Arthritis - which joint is most commonly effected ?
18. Up to what age does the brain grow ?
19. What are the commonest symptoms of cancer, hypertension and diabetes ?
20. Which is the commonest cause of death in India at ages above 55 years ?

Answers in page no...... 33

*If you have any suggestions to the above forum, please send them to us. If you come up with 20 questions and answers we will gladly accept them*
—EDITOR.



# కుక్కపిల్ల! అగ్గిపుల్ల! సబ్బుబిళ్ళ!

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ)వారి 1986 మినీ కథల పోటీలో
100/- ల కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

రాళ్ళబండి నరశింహారావు




హోరున వాన ముసురు!

రెండు రోజులుగా ఎడతెరిపి లే వర్షం!

బాత్‌రూమ్‌లో కాలు పెట్టిన పరశురాంగారు జర్రున జారారు.

పెద్ద చప్పుడు 'ధన్' మని.

"ఎక్కడ చచ్చారర్రా ఇంట్లో వాళ్ళంతా?" అని గావుకేక పెట్టారు.

"ఏమయ్యిందండీ?" అంటూ పరుగెట్టుకొని వచ్చింది ఆయన సతీమణి సూర్యకాంతం.

"వెధవలు స్నానంచేసి బాత్‌రూమంతా జారుడుగా చేసేశారు. క్రిందపడ్డ సబ్బుబిళ్ళ తీసి గూట్లో పెట్టాలన్న ఇంగితజ్ఞానం కూడా లేదు. అది కనపడక దాని మీద కాలేసాను. దేభ్యంలా చూడకపోతే లేవదీయకూడదా?" అని చిందులు త్రొక్కారు. సూర్యకాంతంగారు తమ భారీ శరీరాన్ని అతి ప్రయాసం మీద వంచి పతి దేవుడికి చెయ్యి అందించింది. ఉస్సూరంటూ లేచి నెమ్మదిగా లోపలికి వచ్చారు పరశురాంగారు. ఆయన్ని సోఫా మీద పడుకోబెట్టి ఆయాసంతో వగరుస్తోంది సూర్యకాంతం.

పరశురాంగారిని చూసి సబ్బుబిళ్ళ జారి పడింది.

పరశురాంగారు ఆఫీసుకి వెళ్ళలేకపోయారు.

మూలనున్న కుక్కపిల్ల 'జానీ' మూలుగుతోంది. దానికీ జ్వరం. చలికి వణకుతోంది.

పరశురాంగారు దానికేసి చూశారు. టెలిఫోన్ చేసి డాక్టర్‌ను పిలుద్దామనుకొంటే లేవలేని స్థితి.

సూర్యకాంతంగారికి టెలిఫోన్ చేయడం చేతకాదు.

ఇంట్లో నౌకర్లు కూడా లేకుండా పోయారు.

చాలా చిరాగ్గా వుంది ఆయనకి వాన మీద - సబ్బుబిళ్ళ మీద - లావుగా వున్న పెళ్ళాం మీద.

పరశురాంగారు చండశాసనుడు. ఒక పూట ఆఫీస్‌కి వెళ్ళకపోయినా ఆయనకు తోచిచావదు. ఆయనంటే సింహస్వప్నం సబార్డినేట్స్‌కి. ఎవ్వర్నీ మెచ్చుకోడు, తిట్టకుండా వుండలేడు. అనుకోకుండా ఆఫీస్‌లో పనిచేసే ప్రసాద్, పరశురాంగారి దగ్గరికి ఏదో ఫైల్ తీసుకొని వచ్చాడు. అర్జంటుగా దానిపై సంతకం చెయ్యాలి. "కయ్యి" మని లేచారు పరశురాంగారు ప్రసాద్ మీద. ఆయనకి సిగరెట్టు తాగాలనిపించింది. అగ్గిపెట్టె తెమ్మన్నారు భార్యని. "ఇంట్లోవున్న అగ్గిపెట్టెలన్నీ అయిపొయ్యాయి" అందావిడ. ఆయన సిగరెట్టు తీసికొని నోట్లో పెట్టుకొన్నారు అప్పటికే. అది తాగకపోతే ప్రాణం పోయేటట్లువుంది. ప్రసాద్‌ను ఇసింటా పిలిచి ఇంట్లో పరిస్థితి వివరించింది సూర్యకాంతంగారు. ప్రసాద్ జేబులు తడుముకొన్నాడు. అగ్గిపెట్టె వుంది. తెరిచి చూస్తే ఒకే ఒక అగ్గిపుల్ల. అది వెలిగితే కరుణిస్తాడు పరుశురాంగారు. లేకపోతే "కల్లు త్రాగిన కోతి" అవుతాడు. పరశురాంగారు ఆశగా ప్రసాద్‌కేసి చూశారు.

ప్రసాద్ పుల్ల గీశాడు.

వెలుగుతుందో లేదో అని జంకుతూ.

పుల్ల వెలిగింది.

సిగరెట్టు అంటించుకొన్నారు పరశురాంగారు.

గుండెల నిండా ఊపిరి పీల్చుకొని "హాయి హాయి ఈ లోకం" అని పాట పాడబోయారు. తన కంఠ మాధుర్యం తల్చుకొని ఆగిపోయారు.

ప్రసాద్ కుక్క పిల్లని తీసుకొని డాక్టర్ దగ్గరికి వెళ్ళి వచ్చాడు. జ్వరం తగ్గి అది హుషారుగా గెంతులెయ్యడం మొదలెట్టింది. అంతకు ముందే పరశురాంగారి వీపుకి అమృతాంజనం పట్టించాడు ప్రసాద్.

పరశురాంగారు ప్రసన్నచిత్తులయ్యారు. "ఏం కావాలోయ్? ప్రసాద్ నీకు అడుగు ఇచ్చేస్తాను" అన్నారు వరమిచ్చే వేల్పులా. "చాలా కాలంగా పెండింగ్‌లో వున్న నా ప్రమోషన్ సార్" అని గొణిగాడు ప్రసాద్. "ఒ.కే. గ్రాంటెడ్" అని అన్నారాయన.

మర్నాడు ఆఫీసులో ప్రసాద్‌ని చుట్టు ముట్టారు మిత్రులంతా. అతనికి ప్రమోషన్ ఎలా వచ్చిందని గుచ్చి గుచ్చి అడిగారు. అందరినీ సస్పెన్స్‌లో కాసేపు వుంచి ప్రసాద్ అన్న మాటలు మూడే మూడు.

"కుక్క పిల్ల, అగ్గిపుల్ల, సబ్బుబిళ్ళ" అని.

"కావేవీ కవిత కనర్హం అని అన్నారు మన శ్రీ శ్రీ" అని అందుకున్నాడో చిదంబరం.

"కాదు చిన్న సవరణ కావేవీ ప్రమోషన్ పొందడానికనర్హం" అని సవరించాడు ప్రసాద్. నవ్వులతో ఆఫీస్ దద్దరిల్లింది.




## క్రాంతి వాణి

గొబ్బెమలకు చేమంతులు కొండపిండి
పూవులమరె తెలుగువారి పుణ్య గేహ
ములను నంగణ వర్తి గోవులవి గంగి
రెద్దు! మనుజుల కౌనురు శ్రీని గూర్చ
నందికేశ్వరు నవతార నమ్ముఖులు
ఔర! హరిదాసవరులును సొసగూర్చ!

రైతురాజులే రాజులు హేతుబద్ధ
కార్మికశ్రేణి జగతికి గాండివమ్ము
తెలుగుసీమ భారత ధరాగళము లోని
దొకటి తాళమంతకమణి యొనరె నాడు
రంగవల్లి కాంతులదీర్చె గంగదాక!

పాతకైతది గిట్టక పారవైచి
కొత్త కైతతో గళమది రిత్త పసుప
రాదహో కోకిలమ నేను స్వాదుమధుర
క్రాంతి పర్వగేయమురళి రాగ మదియె!

శ్రీపతియె తాను గళసీమ చెలగి దాల్చె
పూల దండగ నాసిరి యాల నీయ
వంబ గోదామహాదేవి కాత్మశుద్ధి
గలుగు నాప్రణామాలివె! కలుము లొదవ
నీ ధనుర్మాస సంభ్రమ నిగమ మూర్తి!
బంతులు పైడి సొమ్ములటు బాగుగ బూసెను. నేలతల్లి తా
నెంతయు బొంగిపోవ విజయేందిరనందిన రాజదీప్తి మై
సుంతయు వంతలేక మిరియుపు ఫలమ్ములు. ధాన్యరాసుల
దొంతులు గాదెలన్నియును నింపగ తెల్గు కృషీవలుండహో!
అరయ నంజనా నందను నంతటి ఘను
డపుడు భాస్కరు గురువుగా విపులబుద్ధి
నాశ్రయించుచు వేలుపు లందఱకును
శ్లాఘనీయ స్వమహిమమై సరవి నిలచె
లోకబాంధవు డనబడు శ్రీకమూర్తి
సూర్యభగవానుడాది సు పూజ్య గురువు
మకరరాశిలో సంచారమొకటి పర్వ
మనగజెల్లెను మకర సంక్రాంతి జగతి
కాలచక్ర ప్రణేత కంజలి ఘటింతు!

— దేశవతి గోపాలకృష్ణ





# INDIA BAZAAR

FOR FINEST INDIAN GROCERIES & LATEST TELUGU VIDEO MOVIES

VISIT US AT

## INDIA BAZAAR

**NEW YORK**
42-65 Main St., Flushing, N.Y. 11355
**(718) 358-5252**
OPEN 7 days 10:00 AM to 7:30 PM

**NEW JERSEY**
170 South Main St., Metuchen, N.J. 08840
**(201) 549-8444**
Tue-Fri 2:30 PM-7:30 PM
Sat-Sun 11:00 AM-7:30 PM (Monday closed)

204 Hudson St., Hoboken, N.J. 07030
**(201) 653-8116**
Mon-Fri 4:00 PM-8:30 PM
Sat-Sun 10:00 AM-7:30 PM

## GANESH GROCERIES

72-26 37th Ave., Jackson Heights, N.Y. 11372
**(718) 458-7100**
OPEN 10:00 AM to 7:30 PM, closed Tuesday

42-75 Main Street, Flushing, N.Y. 11355
**(718) 961-9311**
OPEN 10:00 AM to 7:30 PM, closed Monday

***COME TO OUR STORES WHERE QUALITY COUNTS MORE AND COSTS LESS***

**Mail orders shipped everyday by UPS/cod**

# GANESH GROCERIES

తెలుగు కళా సమితి (న్యూజెర్సీ) వారి 1986 మినికథల పోటీలో రూ 100/- ల కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

గీతా, నేను స్నేహితులం. ఒకే కాలేజీలో చదువుతున్నా తరచు కలిసేది లేడీస్ క్లబ్‌లో. మా స్నేహంలోనే శతృత్వం కూడా వుంది. మాలో అవ్యక్తంగా పోటీలు జరుగు తుంటాయి. అవి ఆడవాళ్లకే అర్థమౌ తాయి!

ఉదాహరణకి, క్లబ్‌లో గీత నన్ను చూస్తూనే ఆప్యాయంగా "హాయ్, రాగిణీ ఏమిటే చిక్కినట్టున్నావ్? డైటింగా?" అంటుంది, నా సన్నని నడుముకేసి ఓర చూపులు చూస్తూ. నా అందాల వంపులు కేంద్రీకరించిన గరిమనాభి లాంటిది నా నడుము. సన్నని నా నడుము చూసి గీత గోలపెడుతూందని నాకు తెలుస్తుంది. మనసులో ఆనందిస్తాను. పైకి ఏమీ ఎరగనట్టు నవ్వేసి "అవునూ, నువ్వు మళ్లీ గేమ్సు ఆడుతున్నావా?" అంటాను ఆమె చేతిలో టి. టి. బ్యాట్ చూస్తూ. కానీ నేను నిజంగా చూసింది, ఆమె వేసుకున్న చుడీదార్, కుర్తా! ఎంత బాగుంది. గీతకు ఎంత బాగా నప్పింది! ఆమె డ్రస్ నా కళ్లలో కలర్ ప్రింట్ పడిపోతుంది. గీత ఎప్పుడూ ఏదో కొత్త ఫ్యాషన్‌లో కనిపిస్తూంటుంది. నేను నీరై పోతాను.

ఇద్దరం చెయ్యి, చెయ్యి పట్టుకు నడుస్తుంటాం. గీత, ఏదో మత్తుగా సువాసన తనని చుట్టుకుంటుంటే, కుతూహలంగా నాకేసి చూస్తూ "ఎంత గిలిగింతలు పెడుతోంది ఈ సువాసన! రాగిణీ నీ దగ్గరా?" అంటుంది. ఆడవాళ్లనే అంత మురిపిస్తే, యిక ఈ సెంటు యువకులను ఎంత పిచ్చెక్కిస్తుందో అని మురిసిపోతాను. పైకి మామూలుగా అంటాను. "ఆ మా అంకుల్ ఈ మధ్య స్టేట్స్ నుంచి వచ్చారులే. నాకీ ఫారెన్ పెర్‌ఫ్యూమ్ ప్రెజెంట్ చేశారు."

ఇద్దరం చెరో కుర్చీలో కూర్చుంటాం. "గీతా, నువ్వు ఊరెళ్లావటగా?" అడుగుతాను నేను, ఆమె లేందే కాలక్షేపం అవనట్టు. కాని నా 'బ్రెయిన్‌లో స్టెన్‌గన్‌లు'- ఆరుద్ర గారన్నట్టు. గీత నెయిల్స్ ఎంత చక్కగా మానిక్యూర్ చేయించుకుంది! గోళ్లకు ఆ ట్రాన్స్‌పెరెంటు




# లేడీస్ టేస్టు!

దేవరకొండ గంగాధర రామారావు

లైట్ పింక్ పాలిష్ ఎక్కడ సంపాదించింది? మన్మధుడి విల్లుల్లా, యౌవన రేఖల్లా కనుబొమలు ఎక్కడ తీర్చి దిద్దుకుంది? కవ్వింపుగా మెరిసే లిప్‌స్టిక్ అద్దుకున్న ఆమె పెదవులు ముద్దాడాలని ఏ మగాడు ఆరాటపడడూ? తన మేకప్ ప్రభావానికి నేను చిత్తయి పోయానని గీత గ్రహించుకునే, ఏమీ ఎరగనట్టు అంటుంది. "అవును. ఈ మధ్య బాంబే వెళ్లి వచ్చానులే. అక్కడ మా ఆంటీ నన్ను బ్యూటీ పార్లర్‌కి లాక్కెళ్లింది......" అదీ రహస్యం! ఇలా స్టైలుగా తయారవడానికి గీతకు ఓ అయిదు వందలయినా వదిలుంటాయి. నాకు అదో కొంత సంతృప్తి. ఇలాగ బాణాలు విసురుకుంటూంటాం. అవి శరీరాలకు తగలవు. లోపల ఆవిరైపోతున్న అహానికి తగులుతాయి!

ఇంతలో క్లబ్ డే వచ్చింది. ఇదో పెద్ద ఫంక్షను. మాకు టెన్షన్! ఎవరి చేతిలో ఓడిపోతామోనని. క్లబ్‌లో వయసు మళ్లిన మెంబర్లు, ప్రత్యేక ఆకర్షణ కోల్పోయిన తమ శరీర భాగాలను విస్మరించి, వాళ్ల పోటీలు కేవలం ధన, కనక, వస్తు, వాహన, అధికార, ఆదాయ, వ్యయాల మీద జరుపుకుంటారు. యౌవన ప్రాదుర్భావంలో వున్న మేము యింకా అందం, ఆకర్షణ, ఒంపులూ, సొంపులూ మా నిశ్శబ్ద పోటీ అయిటములుగా భావిస్తాము.

ఈసారి నేను, లేటెస్ట్ మోడలు శారీ, ఇంత వరకు ఎవరూ కట్టనిది కట్టుకొచ్చి, గీతకు షాక్ తినిపించాలని నిర్ణయించుకున్నాను. అదే ఆశతో బజారంతా తిరిగాను. 'ఫ్యాషన్స్', 'విమల్స్', 'కమల్స్'... అన్నీ గాలించాను. ఎక్కడా కొత్తవి లేవు. నిరుత్సాహ పడి చివరగా 'కుమార్స్' లోకి వెళ్లాను. ఇన్ని చీరెలు మడతలు విప్పి నా ముందు కుప్పలుగా పోశాడు. నా ముఖం వికసించలేదు. ఇది గమనించి మేనేజరు సేల్స్‌బోయ్‌తో ఏదో చెప్పాడు. వాడు లోపలకు వెళ్లి ఓ చీర తీసుకువచ్చాడు. "మేడమ్ ఇది చూడండి. ఫిల్మ్ స్టార్ సుహాసిని లేదూ ఆమెగారు మా చేత ప్రత్యేకంగా ఏరి కోరి ఈ డిజైన్ చీర బొంబాయి నుంచి తెప్పించుకున్నారు. ఆమెకు పంపుదామని ఫోన్ చేస్తే, ఆమె ఎక్కడో లొకేషన్ షూటింగ్‌కు పోయిందట. మీకు నచ్చితే తీసుకోండి" అన్నాడు. ఫిల్మ్‌స్టార్! అందులో నా ఫేవరిట్ యాక్ట్రెస్ సుహాసిని! ఇంకా సందేహమా. వెంటనే ప్యాక్ చేయించి, బిల్లు చెల్లించి బయటకు వచ్చాను. లేటెస్ట్ డిజైన్! నా కోరిక ఫలించింది.

మర్నాడు సాయంత్రం క్లబ్‌కి బయలు దేరాను. ఆ ఫిల్మ్‌స్టార్ శారీకి తగ్గ షోకులు చేసుకున్నాను. హైహీల్ షూస్ టిక్, టాక్ మనిపించుకుంటూ క్లబ్‌లో అడుగుపెట్టాను. చాలా రమణీయంగా వుంది. హొయలు ఒలకబోసుకుంటూ హాలులోకి వెళ్లే మెట్లెక్కాను. అక్కడ రిసెప్షన్ దగ్గర గీతా, రేఖా వున్నారు. గీత నా చేతికి గులాబి పువ్వు అందిస్తూ "వెల్‌కమ్" అంటూ నన్ను చూసి తెల్లమొఖం వేసింది. నేను "థాంక్యూ" అనబోయి గీతను చూసి మాట రాక ఆగిపోయాను. నాకు చెమట్లు పట్టాయి. గీత రుమాలుతో బుగ్గలు అద్దుకుంది. శిలా ప్రతిమలా అయిపోయిన యిద్దరం కొద్ది క్షణాలకు తేరుకున్నాం.

"రాగిణీ నీ చీర...?" గీత నీరసంగా అడిగింది.

" 'కుమార్స్'లో... మరి నీది?" అన్నాను నేను భయంగా.

"కుమార్స్‌లోనే...... లేటెస్ట్ మోడల్" గీత అనుమానంగా.

"బొంబాయి నుంచి ఫిల్మ్‌స్టార్ సుహాసిని తెప్పించుకుంది" నీ అనుమానం నిజమే అన్నట్టు నేను. "షూటింగ్‌కి వెళ్లిపోయింది......" గీత. ఇద్దరం మోసపోయామని తెలుసుకున్నాం. ఇద్దరిదీ ఒకే డిజైన్ చీర! ఇద్దరం ఫక్కున నవ్వేశాం. ఆ రోజునుంచి మాకు పోటీల్లేవు!! ●


# You have a friend



## FOR YOUR EVERY BANKING NEED

## STATE BANK OF INDIA

NEW YORK BRANCH
460 PARK AVENUE
NEW YORK, NY 10022
PHONE: (212) 371-5600

FLUSHING BRANCH
42-08 MAIN STREET
FLUSHING, NY 11355
PHONE: (212) 445-3900

MEMBER F.D.I.C.

* OUR SPECIALITY – BANKING BY MAIL *

SERVICES OFFERED

INTERNATIONAL BANKING
DEPOSIT ACCOUNTS
LETTERS OF CREDIT
COLLECTIONS
FOREIGN EXCHANGE

CHECKING ACCOUNTS
– Regular
– Business
– Money Market Account

INVESTMENT ACCOUNTS
– Money Market Certificates
– Certificate of Deposit

LOANS
Lines of Credit for
– Individuals
– Business

OTHER SERVICES
– Remittances/fund transfers by drafts, mail transfers and wire transfers

శృంగార తరంగిణి

*విక్కిణఇ మాహ మాస్రమిం పామరో పాఇడి వ ఇల్లేణ!*
*ణిద్ధూమ ముమ్మర వ్విఅ సామలీ అథణో పడిచ్ఛన్తో!!*

*(గాథా సప్తశతి)*

## పొగలేని కుమ్ము

అది మాఘ మాసం. మంచుగడ్డలు మంచి గొడ్డండ్లై శరీరాలు చీలుస్తున్నాయి. వద వదా వణికిస్తూంది చలి. మందమారుతం వీచినా సరే మనస్సు ఉలిక్కిపడుతూంది. సూరీడు కూడా చలికి భయపడి మేఘాల్లో దాక్కుని— చేతులు (కిరణాలు) బయటికి చాచటం లేదు. ఎపుడో తెల్లవారక ముందు కూయడానికి ఇప్పటినుంచే బలాన్ని పుంజుకోవడం కోసమోఅన్నట్లుగా పుంజుకోడి మరీ ముడుచుకు పోతూంది.

ఆ కాపుటిల్లాలు మునిగాళ్ళపై నిలబడి అరచేయి కనుబొమల కాన్పి—నిక్కి నిక్కి ఎవరికోసమో ఎదురు చూస్తూంది. ఊరంతా మంచు ముద్దలా వుంది. ఆమె అందులో ఒక మల్లె మొగ్గలా వుంది.

పిటపిటలాడుతున్న వళ్ళు. చలికి పటపటగీటుతున్న పళ్ళు. ఎదురు చూచి, ఎదురు చూచి అలసటతో, రెప్పల క్రింద దాక్కుంటున్నాయి కళ్ళు.

ఆమె హృదయం ఎంత విశాలమో! మేరు మందర పర్వతాలను జయించినట్లుంది.

అదిగో! మావ...! వస్తూన్నాడు... అల్లంత దూరంలో

'అబ్బా' అతడింకా అంత దూరంలో వున్నా అతడు వస్తూన్నాడనే తలపే— అంత చలిలోనూ వెచ్చదనం కలిగిస్తూంది.

చూస్తూండగానే ఆ దూరం కరిగిపోయింది. అతడు దగ్గరకు వచ్చాడు.

"అరె...! ఆశ్చర్యంగా వుందే!"

అతడు పొలానికి వెళ్ళేటప్పుడు దుప్పటి భుజాన వేసుకెళ్ళాడు. అది ఈ మధ్యే తనతో పెళ్ళి కాక ముందు చాలా ఖరీదు పెట్టి కొన్నాడట. ఇప్పుడది అతడి భుజం మీద లేదు. పైగా ప్రక్కన ఒక ఎద్దు వుంది.

ఆమె ప్రశ్నార్థకంగా చూచింది. ఆ చూపు ఇలా అడిగినట్లుంది.

*"చలిపాలిటి పులిగా వుండే*
*దుప్పటేమి చేస్తివి మామా!"*

అతడు ఎద్దు వైపు చూచాడు. ఆ చూపు ఇలా చెబుతున్నట్లుంది.

*"...దుప్పటి నమ్మి*
*కోడె దూడ కొంటిని భామా!"*

ఆమె మరీ ఇలా నవ్వింది. ఆ నవ్వు ఇలా నిలదీసినట్లుందతడిని.

*"చలికాలం చంపేస్తూంటే*
*చలికప్పడ మమ్మెయ్యడమా?*
*ఎక్కడిదో నీకీ ధైర్యం!*
*ఏమి చూసి నీకీ గర్వం!!"*

అతడు ఆమె ఎదవైపు చిలిపిగా చూచి— కనుబొమ లెగరేశాడు. అది ఇలా అన్నట్లుంది.

*"ఈ పొగకమ్మని కుమ్ములుండగా*
*ఓ! మగువా! ఇక దుప్పటేలనే?"*

ఆమె ముఖమెర్రబడింది. పైట బిగదీసింది. నిట్టూర్పు రెట్టించింది. మళ్ళీ కోడె దూడ వైపు సాకాంక్షంగా చూచింది. ఆ చూపునకిదే అర్థమేమో!

*"ఎదపై నీకున్న నమ్మకం*
*ఎంతైనా పొగడ దగినదే!*
*ఎద్దునేల కొంటివన్నదే*
*ఎటువచ్చీ మిగిలిన ప్రశ్న!"*

ఆమె చూపునకు సమాధానంగా రైతు— ఎద్దు మూపుపై చేయి వేశాడు. చేతివైపు, ఆమె వైపూ చూపులు సారించాడు. ఈ చూపులతో యిలా సమాధానమిస్తున్నడేమో! అనుకుందామె.

*"ఈ లాంటి స్పర్శ లేక— ఆ*
*చేలోనూ తోచదు చేతికి"*

ఆమె ముఖం మెట్ట తామరలా ఎర్రబడింది. సిగ్గుతో తలదించుకుంది. గ్రామీణు లెవరికీ ఈ మూగ బాస అర్థం కాలేదు.

అర్థం చేసికొన్న చలిరాత్రి మాత్రం త్వరగా ఏకం కమ్మంటూ చుట్టూ చీకటి పులిమింది.

—మాడుగుల నాగఫణిశర్మ


IATA

**With Best Compliments From**

*"For a fare deal ........" dial*

"మీ ప్రయాణ సౌకర్యాలకు, వసతులకు మమ్మల్ని సంప్రదించండి. మీ రక్షణే మా కర్తవ్యం"............

**SKYLINE INTERNATIONAL TRAVEL CORP.,**
307 East 44th. Street Suite 514
New York, N.Y. 10017

*All domestic and International Travel.*
*Prompt and Excellent Service.*
*Competative Air Travel Fares.*

*For more information please call:-*
*Mr.VIVIAN or*
*Mr.CHALAPATHI N.RAO*
*Chairman*

*Tel : 212-573-9016*
*212-370-9392*
*Telex : (ITT) 4941370*
*(answer back) SKYLINE*

HINDU RELIGION

## THE GREATEST OF THE GREAT DEVOTEES - GOPIKAS

Dr. Venkat N. Kanumalla
Flushing, New York

Lord Sri Krishna spoke to Uddhava as follows, "please go to Brindavan and bring delight to My parents, Nanda and Yasoda. Relieve in particular the agony-caused separation from Me- of the Gopikas, the cowherd women through My messages. These Gopikas have not only their mind to Me but their very life is centered in Me. They have renounced for My sake everything conncted with their body and have taken refuge in Me alone. I am their beloved friend, the highest object of their worship and affection and their very self. They have not only given up their interest in this and the other worlds (heavens) but have also set at naught their moral obligations for My sake. I- the most beloved of all thier beloved objects - being at a distance from them, the women of Vraja remain forgetful of everything (including their own-self, thinking constantly of Me and overwhelmed with intense longing occasioned by separation from Me. With their minds abosrbed in Me, these Gopikas are somehow propping up their lives with great difficulty on My assurances of coming back to Vraja (Brindavan). What greater testimony is needed to understand that these Gopikas are the super-excellent devotees of the Supreme Lord Sri Krishna than His own testimony.

After observing the ecstasy of the Gopikas at the very mention of Lord Sri Krishna's name, form and thought, Uddava sang as follows. " These Gopikas alone on earth have justified their possessing a human body in that they have developed supreme love exclusively to Sri Krishna, the soul of the univerese,- (a love) which not only sages but devotees aspire for. What else is there to be gained by a person who develped a taste for the glories of the premieval Lord Sri Krishna. Or what is to be gained through repeated births even as the four-faced Brahma if he cannot develop this kind of devotion, love and adoration. What a contrast is this that these ladies roaming about in the woods and polluted (in the eyes of the adverse dritics) through infidelity to their worldly husbands have developed such unsurpassing love for Sri Krishna, the Supreme Purusha. The grace of Lord Sri Krishna that is showered on these Gopikas (in the form of having their necks encircled by His arms during His Rasa Leela) can never even be contemplated by the celestial women, not even by SriLakshmi. Let me be born as a shrub, a creeper or a blade of grass in this holy Brindavan and feel fortunate when I can catch the dust of the feet of these Gopikas. These Gopikas completely shook off their agony by embrqcing those lotus feet of Sri Krishna which are actually massaged by Mahalakshmi and mentally adored by all the devas like Brahma, worshipped by sages and masters of Yoga like Siva, Sanaka and Narada. I repeatedly offer my salutations to the feet of these blessed Gopikas whose singing the glories of Lord Srikrishna purifies the three Worlds." (Whatelse can we say when the great devotee Uddhava says so about the Gopikas.) Finally Lord Sri Krishna, who is none other than Lord Srimannarayana, the Supreme Purusha, told the Gopikas as follows."As a matter of fact, I cannot even through the long life of a heavenly being (36000 human years) repay my obligation to you, whose connection with me is absolutely free from blemish and who have fixed your mind on Me completely cutting as under the betters that bound you to your home and which cannot be easily broken. Therefore let your services to Me be repaid by your own goodness and grant you that your devotion to Me is ever firm."

P.S. What to talk now when the Lord Himself says that He cannot repay in anyway the devotional longing of the Gopikas and testifies that their connection with Him is completely free from blemish.

**FOR SPECIALIZED & PERSONAL CARE**

**FROM NEWBORNS TO TEENS**

VIJAYA RADHAKRISHNA, M.D.,F.A.A.P.

(Over 15 Years of Experience)

**OFFICE HOURS BY APPOINTMENT**

OPEN MONDAY - SATURDAY

57 Brunswick Woods Dr.
East Brunswick
NJ 08816
**(201) 390-7552**

1034 Stelton Road
Piscataway
NJ 08854
**(201) 981-1399**

మినీ కథల పోటీ: ప్రతి సంవత్సరము లాగానే ఈ ఏడాది కూడా ఆంధ్రజ్యోతి ఎడిటర్ శ్రీ పురాణం సుబ్రహ్మణ్య శర్మ గారు, ఆంధ్ర జ్యోతి యాజమాన్యం మన తెలుగు కళా సమితి తరఫున "ఉగాది 1987 మినీ కథల పోటీ"ని నిర్వహిస్తున్నారు. 12 కథలకు Rs 250 చొప్పున ఆరు కథలకు Rs.100 చొ॥ 12 కార్టూనుల కు Rs.50 చొప్పున బహుమతుల నిస్తున్నాము. ఈ బహుమతుల నిమిత్తం విరాళాలను ఇవ్వవలసిందిగా కోరుతున్నాము. ఈ మినీ కథల, కార్టూనుల పోటీలను విజయవంతము చేయవలసిందిగా ప్రోత్సహిస్తున్నాము. విరాళాలను మన కోశాధికారికి పంపించండి.

— తె.క.స.

We regret to announce that PRAVIN DIBBA died a few weeks ago due to the complications from his illness. Mr and Mrs. Dibba thanks all those who have helped them directly or indirectly. TFAS prays for his soul rest in peace.

We announce with deep sorrow that KARUNA VELURI has succumbed to his Leukemia disease even before the bone morrow transplant he was about receive in Nebraska. His paramor thanks all those who have helped them. Please call Mr. P.M. Bhavaraju (201) 334-4586 for any information.

1985 రాజాలక్ష్మి బహుమతి గ్రహీత శ్రీ మాండొలిన్ శ్రీనివాస్ అమెరికా పర్యటన మార్చి - ఏప్రిల్ - మే 1987 మాసములలో ఏర్పరచేందుకు తగిన సన్నాహాలు జరుగుతున్నాయి. వివరములు త్వరలో తెలుపుతాము.

మార్చి 14న గానీ, 24న గానీ న్యూజెర్సీలో తెలుగు కళాసమితి "త్యాగరాజ ఆరాధన మహోత్సవము" నిర్వహిస్తున్నది. వివరములకై ఫిబ్రవరి పత్రిక చూడండి.

ఏప్రిల్ 4, 1987న పిస్కాటవేలోని కనాక్మాక్ మిడిల్ స్కూల్లో ఉగాది ఉత్సవములు జరుపబడనున్నవి. కార్యక్రమములలో పాల్గొనదలచినవారు మమ్మల్ని సంప్రదించండి.

కార్యక్రమములలో ఎక్కువ సంఖ్యలలో పాల్గొని సభలను దిగ్విజయం చేయండి.


# OUR COMPLIMENTS

# TO

# B & A SECURITIES CORPORATION

**...For a job well done...**

We appreciate their acumen in Private Placement Real Estate investments and maintaining highest standards of professionalism.

**B & A Securities Corporation**
**477 E. Butterfield Road, Suite 401**
**Lombard, Illinois 60148**

**Chinna B. Boddipalli, President**

**In Illinois: 312-964-2255**
**Toll Free: 800-323-6368**

Balcor

An American Express Company

AMERICAN EXPRESS

## YOUR Q'S & OUR ANSWERS.

### PROBLEMS, PROBLEMS, PROBLEMS!!!!!

"Boom" The husband did not move after the wife used the pick-axe to wake himup in the morning. We are sure that you remember the tragedy that occured a few years ago. Whatever be the differences between this couple, they led to a disaster before any one could even think of a milder solution!

"Bye-Bye". The wife who loves U.S.A. decided to stay back when the husband wanted to return to India to accept a position he wanted. Result? A clean (?) divorce!!!!

"I don't want to learn Telugu". "I hate Indian food". " I hate all these relatives coming to our house". "Why shouldn't I wear shorts to their house, other girls are wearing!" "I don't want to visit India, it is dirty!" "Why can't I go to sleepover. You and daddy can go to the TElugu function if you want to". These are some examples of contributions from our children to our exciting lives in the United States of America.

"I don't care whom my daughter marries as long as he is an Indian." "I don't care whom my son marries as long as she is an Andhra." "I don't care whom my daughter marries as long as he is a Telugu Brahmin, MD." "I don't care whom they marry as long as my daughter marries a boy and my son marries a girl." You heard comments like this. Could these issues add to our problems in the future????

What are the solutions to these problems if there are any? The purpose of this "column" is to provide a forum for discussing problems that result from the cultural differences we face in our lives here. We don't believe we can provide a unique solutiln to each problem but at least we may identify some approaches to a solution. We certainly hope to make you appreciate the fact that different people could have different perceptions of the same issue, and this is a good beginning.

We convinced our friends/psychologists/psychiatrists that we would not take away their business. They promised to help us to prepare this column. **We invite your questions, comments and possibly some solutions to the above subject or as a matter of fact, on any other problems bothering you to the Editor. He will treat them strictly confidential. Your names and addresses should be included. We will publish them under mixed initials.**

Q.03. "My wife still thinks that her family means her parents, brothers and sisters in India. After 10 years of marriage, it is time for her to pay attention to me and our children rather than excessive involvement in the day-to-day activities of 'her family' in India." (SPM)

Q.04. "My husband forgot India including his own folks. My folks keep writing and phoning but he does not care to respond. He says he is just lazy and there is no great need for such frequent communication. It would be sufficient to visit everybody in India once in 2 or 3 years." (VVSK)

Ans: These questions are not uncommon. The feelings of husband and wife could be reversed in some cases. Tehse problems are big enough to create considerable friction. To me, it is a problem that could be easily solved if husband and wife recognize the simple fact that marriage requires adjustment and compromise. Somewhere I read, "Westerners love and then marry (Hope love doen't stop after they marry!) Indians marry and then start understanding and adjusting." In this case, the husband and wife must find a balance between "excessive" and "none". The husband has a moral obligation to communicate with the wife's folks. The wife should at least "appear" more concerned about the husband and children than her folks in India. Many problems could become "non-problems" if only the husband and wife think of a compromise just like we do in our committee work or negotiations in the business world!! ... (MBBP)

The questions could be asked in Telugu or English and by everybody irrespective of age.

"The Board of Trustees, the Editor, members of TFAS or anybody connected with the association are not responsible for any consequences arising out of this forum. If you have any reservations, your are advised not to participate either directly or indirectly in this forum."

ADDRESS FOR CORRESPONDENCE: DR. KIDAMBI RAGHUNATH, EDITOR, 1 WOOD LAKE DR. PISCATAWAY,NJ 08854.

పై శీర్షికకు మీ ప్రశ్నలను, సలహాలను పంపండి. తెలుగు, ఇంగ్లీషు రెండు భాషల లోనూ పంపవచ్చును. మీ అభిప్రాయములను తెలుపండి — ,,సంపాదకులు

## సంక్రాంతి గీతము

వచ్చిందోయ్ సంక్రాంతి, తెచ్చిందోయ్ ఘనకాంతి
ధగధగ మెరిసే ధన ధాన్యములో ధాన్యాగారము నింపుచు
వచ్చిందోయ్ సంక్రాంతి, తెచ్చిందోయ్ ఘనకాంతి
ముదములో మురిపించే ముత్యాల ముగ్గులు ముంగిట వెలయుచు
వచ్చిందోయ్ సంక్రాంతి, తెచ్చిందోయ్ ఘనకాంతి
అల్లుళ్ళందరు అతిశయములో అత్తవారిండ్లకు అరుదెంచుచు
వచ్చిందోయ్ సంక్రాంతి, తెచ్చిందోయ్ ఘనకాంతి
ప్రియుని కోసరము ప్రియురాండ్రు పిండివంటలను పురమాయించుచు
వచ్చిందోయ్ సంక్రాంతి, తెచ్చిందోయ్ ఘనకాంతి
భర్తలందరు భారముగ భార్యల బట్టల భారీ బిల్లులను చెల్లించుచు
వచ్చిందోయ్ సంక్రాంతి, తెచ్చిందోయ్ ఘనకాంతి
పల్లెవారందరు పరవశముతో పట్టణములకు పరుగులు తీయుచు
వచ్చిందోయ్ సంక్రాంతి, తెచ్చిందోయ్ ఘనకాంతి
సినిమా శిఖరములను సిరిసిరి మ్రోతలలతో శివమెత్తించుచు
వచ్చిందోయ్ సంక్రాంతి, తెచ్చిందోయ్ ఘనకాంతి
పొలిమేరలలో పాలికేకలతో కోడిపందెములతో పోటీపడుచు
వచ్చిందోయ్ సంక్రాంతి, తెచ్చిందోయ్ ఘనకాంతి
గలగలలాడే డబ్బును జేబుల నుండి జలసాగా మజా చేయుచు
వచ్చిందోయ్ సంక్రాంతి, తెచ్చిందోయ్ ఘనకాంతి
బస్సులలోనూ, రైళ్ళలోనూ ప్రయాణీకులు గడబిడలాడుచు
వచ్చిందోయ్ సంక్రాంతి, తెచ్చిందోయ్ ఘనకాంతి
సంక్రాంతి, సంక్రమించు ఏదారిన వచ్చినా మనమందరము
వెరవక, జడవక ఒకే దారిన వుండి, సకలకాంతులనిచ్చే
సంక్రాంతిని, స్వాగతగీతము సంతోషములో కలిసి పాడుటకు
రండోయ్, రండోయ్, రారండోయ్
వచ్చిందోయ్ సంక్రాంతి, తెచ్చిందోయ్ ఘనకాంతి.

— శ్రీమతి అలివేలు మంగ శాస్త్రి
EAST BRUNSWICK, N.J.



సంక్రాంతి రథము / కుమారి శైల శాస్త్రి
E. BRUNSWICK
NEW JERSEY.


# Krishna M. Vempaty

ATTORNEY AND COUNSELLOR AT LAW

*All legal services including*
*Discrimination, Real Estate, Wills, Estates*
*Accidents, Family Law & Immigration*

BACHELOR OF LAWS (OSMANIA)
MASTER OF LAWS (OSMANIA)
MASTER OF COMPARATIVE LAWS
(PENNSYLVANIA—IVY LEAGUE)
FORMERLY OF THE DELHI LAW FACULTY

1123 BROADWAY
ROOM 302
NEW YORK, NY 10010
(212) 242-3333



Live the good life.
THE EQUITABLE
Financial Services
The Equitable Life Assurance Society of the United States, N.Y., N.Y.

THOGA VISWAM
(201) 549-7575
(201) 499-9825

Low cost TERM-LIFE insurance designed to fit for the needs of your family.

PREFERRED ANNUAL PREMIUM FOR $200,000

| | Age30 | Age40 | Age50 | Age60 |
|---|---|---|---|---|
| MALE | $242 | $286 | $653 | $1470 |
| FEMALE | $221 | $259 | $604 | $1227 |

Discount at $500,000 and $1,000,000

Please contact me also regarding:-

Universal life, Whole life and Single premium policies. IRA, KEOGH, SUPER IRA New DISABILITY INCOME and HEALTH Insurance.

MY INTEREST IS IN YOU AND YOUR WELFARE.

## TELUGU FINE ARTS SOCIETY, INC.... MATRIMONIAL SERVICE

(The following information is provided for the benefit of the correspondents only. TFAS neither promotes nor recommends any party. TFAS or its members are not responsible for any ommissions or commissions or for any consequences arising out of this service.)

Male:

**M01.** For a Telugu Gentleman, 25 years, 5'9" tall, Fair and handsome; M.S.(EE) employed with a major corporation; immigrant; From beautiful educated girls. Please write to Box: 863, N.Arlington Br. New Jersey 07032 Caste No Bar.

**M02** Telugu gentleman, 30 yrs. 5'5" tall, highly qualified; working in NYC; From educated immigrant/citizen girls. Caste no bar; Please write to the address given below***

**M03.** Telugu Naidu Gentleman, 29 yrs. 5'5"tall Well educated, working in NYC. From immigrant/citizen girls. Particular to address below***

**M04.** For a Brahmin Gentleman, 26 years. B.S.(EE); Employed in Vizag. Please call Dr. Swarna, (714) 625-5810

**M05.** Highly qualified Brahmin Gentleman, 42 years; 5'10" tall; handsome, US Citizen; Well employed; From educated brahmin girls. Correspondence to address below***

**M06.** For a highly qualified brahmin gentleman 30 years, working in NYC, immigrant; From beautiful educated brahmin girls. Please contact Mrs. Girija at (609) 799-6303

**M07.** Telugu Brahmin Gentleman in Doctoral program, 26 years, 5'10" tall. From educated immigrant/citizen brahmin girls. Please call Mr. P.S. Rao at (401) 783-0892

**M08.** Brahmin gentleman, 28 yrs. 5'6" tall Working in Washington D.C. From educated immigrant/citizen brahmin (Niyogi) girls. Correspondence to the address below******

**M09.** Brahmin Gentleman, 30 years, 5'2" tall, US Citizen working in Ohio. From educated brahmin (Vydeeki) girls. Correspondence to the address below****

**M10.** For a Naidu gentleman, 31 years, 5'2" tall, working in NYC. From immigrant/citizen girls. Correspond to the address below*****

**M11.** For a highly qualified Vysya gentleman, 28 years, 5'6" tall, working in NYC. From educated immigrant/citizen girls. Write to address below.****

**M12.** For a well qualified Brahmin (N) gentleman, 27 yrs. Tall and handsome, Working in Bombay in India. From educated immigrant/citizen brahmin girls. Write to address below****

Female:

**F01.** For a well educated immigrant Naidu girl, 28 yrs. 5'8" tall; From a well settled gentleman. Write to address below***.

**F02.** For a well educated Brahmin girl in India 21 years from Hyderabad. From immigrant/citizen gentleman. Please call Mr. Sastry at (614) 592-2455.

**F03.** For a well educated Brahmin girl, 30 yrs. working in NYC. Immigrant; From well qualified Brahmin gentleman. Write to address below****

**F04.** For a well qualified Brahmin girl, 26 yrs. Working in NYC. Immigrant; From Well qualified Brahmin gentleman. Wite to address below****

**F05.** For a well educated Brahmin girl, 24 yrs. Working in NYC. From well qualified immigrant or citizen brahmin gentlemen. Write to the address below***.

**F06.** For a well educated Brahmin girl, 23 yrs. residing in India. From a well qualified citizen/immigrant brahmin gentleman. Please write to the address below.***

**F07.** For a highly qualified (M.A.,Ph.D.) immigrant brahmin girl from a well qualified brahmin gentleman. Write to the address below.***

**F08.** For an educated beautiful Brahmin girl, 21 yrs. residing in Bangalore, India. From well qualified immigrant/citizen, Telugu/Kannada brahmin gentleman. Please correspond with Mr. Murthy, (201) 949-8389.

**F09.** For a highly qualified (MS., Ph.D) Brahmin girl in US; From immigrant/citizen well qualified brahmin gentleman. Write to the address below.***

**F10.** For a highly qualified (MS, M.Phil) brahmin girl, 34 yrs, residing in India. From well qualified immigrant/citizen Brahmin gentleman. Please call Mr. Sasidhar at (419)531-4108.

**F11.** For well educated brahmin girl, 22 yrs. residing in India. From well qualified brahmin gentleman, Immigrant/Citizen necessary. Please write to the address below.***

***** Address for Correspondence:

**TFAS Matrimonial Service**
**81-31 Baxter Avenue, #5D**
**Elmhurst, NY 11373.**

All correspondence will be kept confidential. Please write the Ad. No. & month of Jyothi.

ఈ వివాహ వేదిక సభ్యుల సహాయార్థము నిర్వహించ బడుతున్నది. ప్రకటనల కోసం పైనిచ్చిన చిరునామాకు వ్రాయండి. ఈ ప్రకటనల ద్వారా కలిగే (ఒకవేళ కలుగుతే) లాభ నష్టాలకు, లావాదేవీలకు తెలుగు కళాసమితి బాధ్యత ఎంతమాత్రమూ లేదు ఏమాత్రము వహించబడు ——— తె.క.స.

## OUR TELUGU STARS SHINE IN THE UNITED STATES

### Mr. LAKIREDDY BALI REDDY - A Unique Enterpreneur

Mr. Lakireddi Bali Reddy of Pasand Restaurants and Pasand Investments, California hails from Velvadam near Vijayawada. Born into a large family of farmers, he sailed into US in 1960 after under-graduate studies in Chem.Engg. in Osmania University. He worked in Hercules, Inc. Richmond, CA till 1981 after his Graduate studies at U. of Berkeley, CA. In Oct. '75 he started Pasand Madras Restaurant at Berkeley with a $10,000 start up and with hard-work, persistence and unity he and his brothers and sisters learnt the trade and and they now own two hotels in CA and also a successful Pasand Construction Company and Lakireddy Investment Company. Not only was he a down-to-earth businessman, but also a humanitarian helping many of his family members and friends to prosperity. His motto is UNITY and he firmly believes that this is the only way for success. He thanks the United States for helping him and he considers that with sincerety, lots of hard work coupled with a little bit of work one cannot just go wrong here. TFAS congratulates him for the successes he achieved and wishes him continued prosperity.

## అమెరికాలో మరో తెలుగు తార

### శ్రీ లేకిరెడ్డి బాలిరెడ్డి.

కాలిఫోర్నియాలోని పసంద్ రెస్టారెంట్ మరియు పసంద్ ఇన్వెస్ట్‌మెంట్స్ యొక్క యజమాని శ్రీ లేకిరెడ్డి బాలిరెడ్డిగారు విజయవాడ దగ్గరలోని వెల్వడములో రైతు కుటుంబములో జన్మించి 1960 వ సంవత్సరములో అమెరికాకు సముద్ర యానము చేసి వచ్చారు. ఉస్మానియా విశ్వవిద్యాలయములో కెమికల్ ఇంజనీరింగు డిగ్రీ పుచ్చుకుని, బర్కిలీ కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ తరువాత హెర్క్యులెస్ కంపెనీలో 1981 వరకు పని చేశారు. 1975 అక్టోబరులో బర్కిలీలో పసంద్ మద్రాసు రెస్టారెంట్ $10,000 పెట్టుబడిలో స్థాపించి స్వయంకృషి, ఏకాగ్రతలతో వారు, వారి కుటుంబ సభ్యులు కలిసికట్టుగా పనిచేసి ఇప్పుడు రెండు హోటెల్స్‌కు అధినేత అయ్యారు. అదేగాక పసంద్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ, లేకిరెడ్డి ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీలను కూడా స్థాపించారు. ఆయన పెక్కుమందికి ఎంతో సహాయం చేశారు. ఆయన ఐకమత్యముగా వుంటే ఎంతో సాధించగలమని నమ్మిన వారు. అమెరికా తమకెంతో సహాయము చేసిందన్నారు. ఈ దేశములో త్రికరణశుద్ధిగా పనిచేస్తే సాధించలేనిది ఏమీ లేదన్నారు. అయితే కొంచెం అదృష్టంకూడా ఉండాలన్నారు. తెలుగు కళాసమితి ఆయన ఇలాగే ఇంకా ఎన్నో ఉన్నతస్థులకు ఎదగాలని ఆశిస్తున్నది.

తె. క. స.

*Please let us know about any outstanding Telugu Stars!!!*

WITH BEST COMPLIMENTS FROM

DR.PRASAD R.GUDAVALLI

AND

GOOD CARE NURSING AGENCY

SUITE 1412, 1 Hanson Pl,
BROOKLYN, N.Y. 11243

(718) 622-4300

PAUL R. RAJAN

ATTORNEY AT LAW

*Real Estate
*Personal Injury
*Corporate Law
*Commercial Law
*Wills & Trusts
*Estate Planning
*Matrimonial
*Immigration
*Tax

195 MAIN STREET
METUCHEN, NJ 08840
(201) 321-1991

233 BROADWAY, SUITE 771
NEW YORK, NY 10279
(212) 406-3923

EVENING & WEEKENDS APPOINTEMNTS AVAILABLE

# తెలుగు గజల్

[illegible]రుల కోసం పాటుపడని
నరుని బ్రతుకు దేనికని?
మూగనేలకు నీరందివ్వని
వాగువరుగు దేనికని?



తాతలు తాగిన నేతుల సంగతి
నీతులుగా పలికెను మన సంస్కృతి
జల్లుకు నిలవని ఎండకు ఆగని
చిల్లుల గొడుగు దేనికని?

ఆదర్శాలకు నోళ్ళు చాలవు
ఆశయాలకు ఫైళ్ళు చాలవు.
పదపదమంటూ పలుకులెగానీ
కదలని అడుగు దేనికని?

జల విద్యుత్తుకు కరువే లేదు
జన సంపత్తికి కొరవే లేదు.
అవసరానికి మీట నొక్కితే
అందని వెలుగు దేనికని?

శిశు హృదయానికి కల్లలు లేవు
రసరాజ్యానికి ఎల్లలు లేవు.
లోపలి నలుపు 'సి.నా.రె.'కు తెలుసు
పైపై తొడుగు దేనికని?

—డాక్టర్ పి. నారాయణరెడ్డి

# సంక్రాంతి క్రాంతి

ఈ సంక్రాంతి
ప్రతి ఉత్తరాయణానికి
తొలి సోపానం:
ఇది సహస్ర ద్యుతికి
మకర విమానం:
కరుడు గట్టిన మంచు కడలి
అంటార్కిటిక్ పై
భారత శాస్త్రజ్ఞుల మహా ప్రస్థానం:
భరత ధరా వైజ్ఞానిక
భవ్య సృష్టి ఇన్‌శాట్‌కు
విశ్వసన్మానం:
సంక్రాంతి క్రాంతి
సర్వాంధ్ర జగతికి
సమకూర్చాలి ఆనంద కాంతి.

—ఆకెళ్ళ సుబ్బారావు

## జోకాభిరామాయణం :

"వీలునామా రాశానోయ్! అందులో మా ఆవిడకు లక్ష. పెద్దాడికి లక్ష, చిన్న దానికి ఏభై వేలు ఇచ్చేశాను."

"మరింక విచారం దేనికి?"

"అంత డబ్బు సంపాదించడం ఎలాగా అని!"

◉

పిసినారి పుల్లయ్య పట్నం వచ్చాడు భార్యతో. మిఠాయి షాపు ముందునుంచి వెడుతూ "ఇంకొక లడ్డు తింటావా?" అని అడిగాడు భార్యని.

"ఇంకొకటా? అసలెప్పుడుతిన్నాననీ?" ఆశ్చర్యంగా అడిగింది భార్య.

"మన పెళ్ళయిన కొత్తలో ఇదేషాపులో ఒక లడ్డూ ఇప్పించలేదూ నీకు?" కోపంగా చెప్పాడు పుల్లయ్య.

—పి. భార్గవి, గుంటూరు

◉

ఓ తండ్రి: (జ్యోతిష్యునితో) పండితులుగారండీ! ఈ మధ్య మా కుర్రాడు ఎవరు కనబడితేవారిమీదబురద చల్లుతున్నాడండీ!

జ్యోతిష్యుడు: అలాగా! మీరేం భయపడనక్కర లేదు. మీ వాడు ఓ పెద్ద రాజకీయ నాయకుడవుతాడు.

—సారథి, మద్రాసు

# సంక్రాంతి చలి

అంతయై యింతయై మరియంత యాచు
అనుదినంబును పెరిగి బ్రహ్మాండ మెల్ల
వింత వింతగ అల్ల త్రివిక్రము గతి
నాక్రమించెద వెంత ద్రోహంబొ చలిరో

2

మందిరాంతర సీమల మాటువడిన
జీవులను గూడ అలనల్ల చేడుకొందు
దుప్పటుల లోన దూరిన దొరల గూడ
బిట్టు వణకింతువౌరా! నిర్వేదనట్లు.

3

ఆదికాలమునందు నీ యాట సాగె
విప్పు కలనాళ్ళ చెల్లునే నీ చలమ్ము
ఉష్ణ సాధనములు పెక్కులుదయమయ్యె
ధనిక జనముల మేనులు తాకగలవె?

4

ఎల్లవారల ఋణదాత యెట్లొ యట్లు
ఊహుహూ యని వణకించు నూహసరియె
మాసరంబైన యీ పుష్యమాస రాత్రి
నిన్ను చలిక్రమ్మునేమొ గణించినావె?

5

పుట్టుయోగులవలె నొక్క చెట్టుక్రింద
ఆలుబిడ్డల గూడి దినాలు నెట్టు
బడుగువారల బ్రతుకు నీ పాలబడియె
సంతసింపుము! మనసార చలిరో! పులిరో!

—శనగన నరసింహస్వామి


# FORTH MARKETING

143-01 HOLLY AVENUE
FLUSHING, NEWYORK - 11355

GROWERS ** WHOLESALERS ** RETAILERS
*of all Tropical Vegetables & Fruits*

FRESH VEGETABLES JUST PLUCKED FROM GARDEN AVAILABLE EVERY WEEK

DRUMSTICKS ••• PAPRI ••• EGG PLANT ••• BITTER GOUARD
LONG BEANS ••• WINTER MELON ••• CHINESE SQUASH
INDIAN SQUASH ••• PICKLE MANGOES
FRESH CURRY & CORRIANDER LEAVES
AND MANY MORE

**VISIT OUR STORE WHERE QUALITY COUNTS MORE AND COSTS LESS**

*Monday thro Friday : 9a.m. to 7 p.m.*
*Saturday, Sunday & Holiday : 9a.m. to 8p.m.*

We are just located adjacent to the
HINDU TEMPLE SOCIETY OF NORTH AMERICA

(718) 445-5700 Bus. (718) 353-7678 Res.

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) వారి 1986 మినీ కథల పోటీలో 100/- లు కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

# పోలిక

మేధర రామశాస్త్రి



ఆ ఉదయం ఎనిమిది గంటలకు అప్సరాహోలు దాటి స్టేషను ఎదురుగా నడుస్తూంటే మా రాంపందు ఎదురయ్యేడు. తెల్ల పైజమా, లాల్చీ, ఆకు జోళ్ళు, కంటికి చత్వారం జోడు, బట్టతల - వీడెందు కొచ్చాడు రూర్కెలా? అనుకుంటూ దగ్గరగా వచ్చేక పరిశీలించి చూశాను. నన్ను పలకరించకుండానే ఎదరకు వెళ్ళిపోయాడు రాంపందు. ఒకవేళ రాంపందు కాదేమో? కానీ - ఆ నడకా, మెడ కదలికా అంతా వాడే? మరెందుకు పలకరించలేదు? మేం ఒకరి నొకరం చూసు కొని కొన్ని సంవత్సరాలు అయిపోయింది. సరె లెమ్మనుకుని, బజార్లో కలిసిపోయేను. తర్వాత ఆ సంగతే మరిచిపోయేను.

సోమవారం సాయంత్రం అప్సరా లాడ్జి ముందు నడుస్తూంటే, ఓ టాక్సీ వచ్చి లాడ్జి ముందాగింది. అందులోంచి రాంపందు దిగి లాడ్జిలోకి వెడుతున్నాడు. ఆఫీసు డెస్కులోకన్నా పైజామా లాల్చీ లోనే బాగున్నాడు. వీడిందులో దిగాడన్నమాట. అయినవాళ్ళూ బంధువులూ, స్నేహితులకన్నా వింతగా మారిపోతున్నారు.

వాడిని కలుసుకుని సరదాగా మాట్లాడాలని నా కోరిక. కానీ వాడి వాలకం చూస్తే నే వెళ్ళి పరిచయం చేసుకుంటే తప్పగతిలేనట్టుగ వుంది. వాడు ఏ ఇంజనీరో అయివుంటాడు. ఆస్తులూ అంతస్థులే కాదు ఉద్యోగాలు కూడా మనుష్యుల్ని బాగా ఎడం చేస్తున్నాయి. వాడు ఇంజనీరు

" మీ వ్యాసములను పంపండి.
తెలుగు జీవితవిధానం - నేను చూసిన వైవిధ్యం
అనే శీర్షికకు — సం॥

హోదాలో మాట్లాడవచ్చు. ఇరవై ఏళ్ళ క్రిందటి రాంపండులా కాకపోయినా, ఓ స్నేహితుడుగా ఐనా మ[illegible]కపోతే మనసుకి కష్టంగా వుంటుంది. పోనిద్దూ అనిపించి ఎదరకు నడిచాను. కానీ మెదడులో ఎక్కడో కాస్త జాగా సంపాదించాడు రాంపండు.

తెల్లారగట్ట మూడింటికి మెళుకువ వచ్చి నప్పుడు రాంపండు మళ్ళా ఆలోచనల్లోకి వచ్చాడు. అర్థం పర్థం లేని ఆలోచనలు తేనెటీగల్లా బాధి స్తూంటే శ్రీమతిని లేపి రాంపండు గురించి చెప్పాను.

"మీరే పలకరించకపోయేరా? ఇంతకీ అత నవునో కాదో? ఇప్పుడీ ధోరణి ఏమిటి? పడు కోండి!"

పిచ్చిది. తనకేం తెలుసు? రాంపండుతో గడిపిన చిన్నతనం గుర్తుకొచ్చింది. వాళ్లింట్లో క్యారెమ్స్ ఆడేవాళ్లం. పిచ్చికబుర్లు చెప్పుకుంటూ నవ్వుతూ తుళ్ళుతూ దొర్లించిన రోజులవి. ఆ వాతావరణంలోకి వెళ్ళి రాంపండుతో సంతోషాన్ని పంచుకోవాలని నా కోరిక! నేనే పలకరించి వుండాల్సింది. తీరా దాటపెట్టేశాను. ఇప్పుడేం చెయ్యాలి?

శ్రీమతి బుసలు వినిపిస్తున్నాయి.

---

మర్నాడు సాయంత్రం అప్సరా లాడ్జి వీధిలో నడిచిపోతూ రాంపండు మళ్లా కనిపించాడు. వీడి సంగతి తేల్చుకోవాల్సిందే!

"హలో......"

ఇంతకీ ఏమని పలకరించడం?

"ఒరే! రాంపండూ!" అంటే బాగుం టుందా? తీరా కాక పోతే...

"హలో! స్సార్! సార్! ......"

వాడు ఆగేడు. హమ్మయ్య వాడే! కానీ నన్ను గుర్తు పట్టడేం?

---

"ఆర్ యూ ఫ్రం ఆంధ్రప్రదేశ్?"

"నో! ఐ యాం ఫ్రం వెస్ట్ బెంగాల్!"

'వెస్ట్‌బెంగాల్' అనడం ఎప్పుడు మానేస్తారో వీళ్ళు!

"సార్! వెరీ వెరీ సారీ! మీరు అచ్చం మా కజిన్ లాగా వుంటేనూ......"

"ఫరవాలేదు. ఇండియన్ కటింగ్ ఒకసారి మన్నిలా మోసంచేస్తూ వుంటుంది. తరతరాలుగా ఇతర రాష్ట్రాలతో సంపర్కం కలిగిన భారత జాతి మనది!"

"మీరన్నది నిజం! రైల్వేలో పని చేస్తూ మా పెదనాన్నగారు జీవితమంతా ఖర్గపూర్‌లోనే గడిపారు!"

"ఐ సీ! బ్రహ్మసమాజ వ్యాప్తికి మా పెదతాతగారు ఆంధ్రదేశం చుట్టపెట్టారు!"

కరచాలనం చేసి, ఆ మనిషి ఎదరకు వెళ్ళి పోయేడు.

ఇంతకీ ఈ సారూప్యతకు కారణం మా పెదనాన్నగారా? ఇతని తాతగారా? ఏమయినా పోలిక దొరికిందని, ఇక మీదట మనుషుల్ని పట్టు కుని పలకరించరాదని గట్టిగానే ఒట్టేసు కున్నాను.

---

Answer to Problem of the Month (Telugu Jyothi DEC '86. P.21)

Q : Which is the largest city situated more than a mile above sea level ?

A : Did you guess right ? The answer is : Mexico City, Mexico.

---

PROBLEM OF THE MONTH (Answer in next month issue)

Q : Which/What is one-eightieth (1/80) of an inch thick and yet can support, 80 times its weight ?

---

We are an international bank with a large network of Branches in India and 26 overseas offices in key financial centres in 11 countries including at Manhattan, New York and San Francisco, California, in U.S.A. We offer a range of comprehensive banking facilities including:

*With the best compliments of*

**Bank of India**

(A Government of India Undertaking)

**It is the quality of service that makes the difference.**

◇ **Checking and Savings Accounts (at New York Branch)**

◇ **Certificates of Deposit including Euro dollar deposits**

◇ **Remittance Facilities**

◇ **Support and assistance for promotion of trade, investment, joint venture industries etc., in India and abroad.**

**NEW YORK BRANCH**
Member: FDIC
277 Park Avenue
New York, N.Y. 10172
Telephone: (212) 753-6100

**SAN FRANCISCO AGENCY**
417 Montgomery Street
Suite #1000
San Francisco, California 94104
Telephone: (415) 926-6326

# షాక్

వెన్నెటి సుధ

"రండి, మాకార్లో డ్రాప్ చేస్తాం మిమ్మల్ని..." అంది మిసెస్ గీత ప్రోగ్రామ్ అయిపోయి బయటికి వస్తుంటే రజితతో.

"ఓ, థాంక్యూ" అంటూ మిసెస్ గీతతోపాటు కారు దగ్గరకు వచ్చింది రజిత.

ఆ ఇద్దరికీ ఎక్కువ పరిచయం లేదు. ఏ ఒకటి రెండుసార్లో ఇట్లా ఏదో ప్రోగ్రామ్‌లో కలుసుకున్నారు. మిసెస్ గీతకు ఎక్కువగా మాట్లాడే అలవాటు లేదు. కానీ, రజితమాత్రం చాలా ఎక్కువగా మాట్లాడుతుంది.

రవీంద్ర భారతిలో కూడా ఇద్దరూ వక్కవక్కనే కూర్చున్నారు. నృత్య కార్యక్రమం చాలా బాగుంది. గీత పూర్తిగా ఆ నాట్యంలో లీనమైపోయింది. కానీ, రజితమాత్రం ఏదో ఒకటి కామెంట్ చెయ్యడం చాలా విసుగు కలిగించింది. రజిత పెద్ద పొజిషన్‌లో ఉన్న లేడీ. అందుకని మాట్లాడవద్దు అనలేకపోయింది. ఆవిడ మాట్లాడే మాటల్లో గొప్పలు, అతిశయోక్తులు కొల్లలుగా దొర్లుతూనే ఉంటాయి. గీత చాలావరకు ఊఁకొట్టడం తప్ప మాట్లాడలేదు. అసలైతే రజిత చాలావరకు ఎదుటి వాళ్ళకి మాట్లాడే అవకాశం ఇవ్వదు. అదీ ఆమె ప్రత్యేకత.

మిసెస్ గీతతో ఆవిడ కూతురు రేఖ కూడా ఉంది. ఆ అమ్మాయి కూడా మితభాషి. ముగ్గురూ కారు దగ్గరకు వచ్చిన తరువాత రేఖ ముందు సీట్లో కూర్చుంది. గీత, రజిత వెనక సీట్లో కూర్చున్నారు.

"డ్రైవర్ పక్క నెందుకు కూర్చుంటావు? ఇక్కడే కూర్చో?" అంది అధికారికంగా రేఖను ఉద్దేశించి రజిత. రజితవైపు ఒక్క క్షణం చూసి దృష్టి మరల్చి ముందు సీట్లోనే కూర్చుండిపోయింది.

దారి పొడుగునా కూడా ఫుల్‌స్టాపులూ, కామాలూ లేకుండా మాట్లాడుతూనే ఉంది రజిత.

"ఏయ్, డ్రైవర్! కారు ఎడమ వైపుకు పోనివ్వు..."

"అబ్బబ్బ! ఈ రోజుల్లో వీళ్ళకి కూడా ఎంత అహంకారమనీ...కారు వాళ్ళ సొంతమే అన్నంత దీమాగా ఉంటారు. అదిగో చూశారా మీ డ్రైవర్ కారెంత రాష్‌గా నడుపుతున్నాడో-కొంచమైతే ఆ స్కూటర్ని గుద్దేసేదే...అసలు వీళ్ళకి ట్రాఫిక్ రూల్సన్నా తెలుసా-అని...గీతగారూ! మీ డ్రైవర్ని వెంటనే మార్చెయ్యాలి సుమా! ఇదేమన్నా రోడ్డనుకుంటున్నాడా తను జాగీర్దారా-ఈ మధ్య వచ్చే సినిమాలు చూసి వీళ్ళు మరీ పేట్రేగి పోతున్నారు. రిక్షా వాడు హీరో, జట్కావాడు హీరో, టాక్సీవాడు హీరో...ప్రతివాడూ హీరో పోజు కొట్టేవాడే...మీరేం మాట్లాడ రేమిటి? ఓహ్! అర్థమైంది లెండి...గట్టిగా మాట్లాడ్తే ఈ డ్రైవర్లు పని మానేస్తారు. ఇక మనకి పాట్లు తప్పవని ఊరుకునుంటారు." స్వరం తగ్గించి అంది. "అందుకే వీళ్ళకి పొగరెక్కువవుతుంది. కానీ, మరీ అంత మెతగ్గా ఉండకూడదండీ. మాకారు మొన్నే అమ్మేశాం. ఆఁ! కుడివైపు తిప్పు-కారు పాత మోడలై పోయిందని కొత్త కారు బుక్‌చేశాం-ఇంకో పది, పదిహేను రోజుల్లో వచ్చేస్తుంది. మా కారు డ్రైవరుమాత్రం నన్ను చూస్తే వణికిపోతాడు సుమండీ...ఆఁ...ఇప్పుడు ఎడమవైపు తీసుకుని ఆ అకువచ్చ గేటుదగ్గర ఆపెయ్...ఆఁ-ఇక్కడే...థాంక్యూ, గీతా!..." అంది కారు ఆపిన తరువాత దిగబోతూ రజిత.

అప్పటివరకూ పూర్తిగా గీత శ్రోతగానే ఉంది. రేఖ కూడా.

డ్రైవర్ కూడా మౌనంగానే ఉన్నాడు.

"అన్నట్లు, రజితా! మాటల్లో పడి నేను పరిచయం చెయ్యడం మర్చిపోయాను. ఇతను మా అల్లుడు శ్రీకాంత్-రేఖ హజ్బెండ్" అంది గీత డ్రైవర్ సీట్లో కూర్చున్న వ్యక్తిని చూపిస్తూ. ఆవిడ మొహంలో ఏ భావమూ లేదు. అప్పటికి రజిత కారు దిగి డోర్ వేసింది.

"మా అల్లుడికి ఈ కల్చరల్ ప్రోగ్రామ్స్ అంటే అంతగా ఇంట్రస్టు లేదు. ఏవో బయటి పనులు చూసుకుని టైమ్‌కి వచ్చి మమ్మల్ని పికప్ చేస్తానన్నాడు-అతను ఇంజినీర్..." గీత చెప్పే మాట లేవీ వినే దశలో లేదు రజిత. పాలిపోయిన ముఖంతో శ్రీకాంత్ వైపు చూస్తుండగానే కారు రివ్వున దూసుకుపోయింది.





ఆంధ్రజ్యోతి సౌజన్యంతో.

తెలుగువాడు
పదమన్న
తెలుగువాడే
చూపుతాడు
తెలుగుమాట
మరుస్తాడు
తెలుగుతనం
భరిస్తాడు
తెలుగుకట్టు
వదుల్తాడు

శ్లో॥ అగ్ని హోత్రం గ్రహం క్షేత్రం గర్భిణీం వృద్ధబాలకౌ।
రిక్తహస్తేనసో పేయాద్రాజానాం దైవతమ్ గురుమ్॥

తా. అగ్నిహోత్రంబునకు మంత్రపూర్వ కాహుతులిచ్చునపుడు గృహంబు పుణ్యక్షేత్రంబు గర్భిణీస్త్రీలు వృద్ధులు బాలురు రాజును దేవుడు గురువు వీరలకడకు వట్టిచేతులతో బోరాదు, అనగా ఫలాదులు తీసుకొని బోవలెను.

*For Your Legal Needs in the Tri-State Area*

**RADHIKA S. NAGUBANDI**

**ATTORNEY AT LAW**

49 Maple Avenue, New City, NY 10956

- REAL ESTATE
- IMMIGRATION
- MATRIMONIAL
- WILLS
- PROBATE
- PARTNERSHIPS
- INCORPORATIONS
- ESTATE PLANNING
- BUSINESS MATTERS

- *Admitted to practice law in NY, NJ, CT & MN*
- *Juris Doctor (cum laude), Hamline School of Law, MN*
- *Recipient of American Jurisprudence Awards*
- *Bachelor of Law, Andhra University, India*

*APPOINTMENTS CAN BE MADE IN* NEW YORK & NEW JERSEY

**(914) 634-3696 — (914) 634-4004** (evenings)

*DAMA VENKAIAH

# The Tax Game in Insurance

HIGH-YIEDLDING POLICIES ARE ATTRACTING EVEN THOSE BUYERS WHO DON'T NEED LIFE INSURANCE

Latest trend in investments to replace maturing C.D.s, vanishing Clifford trusts and the like is **CASH VALUE** life insurance. After 1986 Tax Reform Act cracks down on Tax Shelters it is one of the few dodges left. Competition among various investment institutions lead the insurance companies to the **Single Premium** policies.

In a **Single Premium** variable policy you pick up your own investments. But the cost of these deals can be as high as 2 to 3%. A typical 10% yield drops to an actual 7.5%

In a **Single premium** whole life policy, the company declares an interest rate for your savings, usually changing it once a year. All earnings on money save through life-insurance policy are tax deferred. If policy is held until death, NO income taxes will be due.

You can withdraw your money anytime--tax free--by borrowing against the policy. You will never have to pay it back. It is simply deducted from the policy's value on death. All this makes high yielding insurance a first class way of saving for college, especially if the child is young. Thanks to the tax deferral, you will be able to build far more savings than you could in a taxable bank account or mutual fund.

You can tap these savings for tuition and still pay no taxes by taking policy loans. There is a bonus: the value of the policy is not counted by government when figuring your child's eligibility for student aid

## A New Way to Save

The yield alone can't lead you to the best insurance plan. Below are five possibilities for a 30-year-old man saving for college for his children. Each starts out with roughly $150,000 worth of single-premium whole-life insurance and builds cash over 15 years.

| COMPANY | COST | EFFECTIVE RETURN* | CASH VALUE AFTER 15 YEARS | INSURANCE AFTER 15 YEARS |
|---|---|---|---|---|
| Executive Life | $18,086 | 8.00% | $57,372 | $150,000 |
| USAA Life | $20,000 | 8.84% | $71,239 | $221,239 |
| Northwestern Mutual | $24,781 | 9.85% | $102,625 | $316,482 |
| Merrill Lynch | $30,674 | 7.50% | $90,759 | $186,486 |
| Equitable Life | $16,608 | 7.75% | $50,884 | $150,000 |

*COMPOUNDED ANNUALLY. NOT GUARANTEED

For the middle aged, investment-oriented policies can be a better way of saving money for retirement even for some who do not need life insurance. The **Single Premium** life insurance policy may be even better than Retirement Annuities; while borrowing from the policy are tax free, the distributions on the annuities are partly taxable and both earn approximately same rate (insurance protection a built in bonus).

**TAX-FREE ACCESS:** Even the retired are buying single premium policies which create a larger income-tax free estate while having tax free access to cash. And further income drawn in the form of loan is not counted when figuring taxable portions of social security benefits.

RESULTS OF 20,000 INVESTMENT IN NORTHWESTERN MUTUAL
(IN THOUSANDS)

| AGES | 0 | | 15 | | 30 | | 45 | |
|---|---|---|---|---|---|---|---|---|
| | CASH | INS. | CASH | INS. | CASH | INS | CASH | INS. |
| START | 20 | 357 | 20 | 244 | 20 | 149 | 20 | 90 |
| 10 YEARS | 49 | 600 | 50 | 380 | 50 | 231 | 49 | 143 |
| 15 YEARS | 81 | 775 | 82 | 490 | 82 | 298 | 79 | 185 |
| 20 YEARS | 131 | 1003 | 136 | 631 | 134 | 386 | 128 | 240 |

How can **NORTHWESTERN MUTUAL** pay almost 10%? NML gives policy holders an average interest rate drawn from all the company's investment, which include many older bonds from the high interest years.

*TAX INSURANCE & PENSION CONSULTANT

# వ్యాధులతో యుద్ధం

బీటు రసం నుండి వైను ఎట్లా తయారయ్యేది. ఆ నాటి మహామహా శాస్త్రజ్ఞులు (Lavoisier)గే లుసాక్ (Gay-Lusyac) డూమాస్ (Dumas) ఎరవగా ఐక్యమను వ్రాసి వివరించారు. ఈ రసాయనిక మార్పు ఈస్టు (Yeast) లేకుండా జరగదని అందరికి తెలుసు. అయితే ఈస్టు ఎట్లా పనిచేసేది సరిగా అంతుపట్టలేదు లీబిగ్ (Leibig) అనే ప్రఖ్యాత శాస్త్రజ్ఞుడు. "యీస్టు కావలసిన మాట నిజమే. అది బ్రతికుండగా వైన్ రాదు. బీటు రసంలో యీస్టు బ్రతకలేక చస్తుంది. ప్రాణ రహితమైన ఆ ప్రోటీన్ చక్కెరను ఒక్క ఊపు (Vibriation) ఊపుతుంది. దాంతో చకచకా చక్కెర కాస్తా వైనవుతుందన్నాడు. పాశ్చర్ పెద్దపెద్ద వాళ్ళమాటలు వినేవాడే కాని ఎవరిని పూర్తిగా నమ్మేవాడు కాదు. మైక్రోస్కోపు ముందు పెట్టుకుని వైను చుక్క, పాల చుక్క, బల్లి చుక్క వగైరాలు పరీక్షించాడు. ఈస్టు కణంలోంచి కణం మొగ్గతొడిగే వింత (Budding) చూశాడు. తల్లిబొట్టులోని గీతలాంటి జీవుల కదలిక చూశాడు. బీటురసం పాడు కావడానికి, పాలు పెరుగవ్వడానికి నిన్న ప్రాణికణాలు కారణమని. వైన్ పరిశ్రమకు

విజయలక్ష్మి రామకృష్ణన్
RAPIDCITY, SOUTH DAKOTA

దాపురించిన కష్టనష్టాలకు కారణం, ఈస్టుని సరిగా పెరగనివ్వని అన్య జీవులని తెలుసుకున్నాడు. వాటిని నిర్మూలించటానికి చేసిన ప్రయోగాలలో, పావుగంటసేపు 55 డిగ్రీల సెంటిగ్రేడు వరకు కాచి, వెంటనే చల్లార్చి గాలి తగలకుండా సీసాలో పోస్తే, వైను, పళ్ళరసం పాలు వగైరా ద్రవపదార్థాలు పాడవకుండా వుంటాయని కనిపెట్టాడు. యీ పద్ధతే నేడు జగాన ప్రచారంలోవున్న పాశ్చరైజేషన్. వైను చెడ్డానికి కారణం జీవకణాలని తెలుసుకున్న తర్వాత వ్యాధి కారకాలు కూడా అటువంటి కణాలేనన్న సందేహం కలిగింది. పాశ్చర్‌కు దుమ్ములోంచి ఈగలు, దోమలు పుట్టుకు వస్తాయని నమ్మే రోజులవి. జీవకణాలు నశించేవరకు వేడిచేసి ఒక పదార్థాన్ని గాలిలేని పాత్రలో భద్రపరిస్తే పాడవదని, అదే పదార్థం మళ్ళీ గాలిసోకితే పాడవుతుందని చూపించాడు. శుభ్రమైన దూదిలోంచి గాలిని పంపి అనగా, దూదితో గాలిని వడకట్టి, ఆ దూదిని పరీక్షిస్తే జీవకణాలు కనపడడాన్ని చూపించాడు. ఈ ప్రయోగంతో జీవరహిత పదార్థంనుండి జీవపదార్థం జనిస్తుందనే Spontaneous Generation Theory) భ్రమ తొలగిపోయింది. జీవకణాల దూర ప్రయాణాలకు గాలి కారణమని తెలిసివచ్చింది.

ఆ రోజుల్లోనే ఫ్రాన్సులో పట్టుపురుగులకు వ్యాధి విపరీతమై పట్టుపరిశ్రమ అడుగంటే సూచనలు కనిపించాయి. గవర్నమెంటు పాశ్చర్‌కు అప్పగించింది క్రొత్త సమస్యను. ఆ అనుభవంతో పదార్థాలు పాడవడానికి, చెట్ల జబ్బులకు, జంతువుల జబ్బులకు, మనుష్యుల జబ్బులకూ కూడా జీవకణాలేనన్న భావం దృఢమైంది పాశ్చర్‌కు. దీనితర్వాత వ్యాధికారకాలైన జీవకణాలన్నీ ఒకేరకంగావుండవని, ఒక వ్యాధి ఒక రకమైన జీవకణంవల్ల కలుగుతుందని రాబర్ట్ కోచ్ (Robert Koch) అనే జర్మన్ శాస్త్రజ్ఞుడు నొక్కిచెప్పాడు. ఒక జబ్బు ఫలానా జీవివల్ల కలుగుతుందని చెప్పే ముందు 1. ఒకవ్యాధి సోకిన అందరి వ్యాధిగ్రస్తుల శరీరంలోనూ ఒకే రకమైన జీవి కనపడాలి. 2. ఆ జీవిని వేరుచేసి ప్రయోగశాలలో పెంచి మళ్ళీ ఆరోగ్యంగావున్న జంతువులో ప్రవేశపెడితే, దానికి ఆ జబ్బు చెయ్యాలి 3. జబ్బులక్షణాలు ఒకేవిధంగా వుండాలి" అన్నాడు కోచ్. నేడు వీటిని "కోచ్ సూత్రాలు (Koch's postulates) అంటారు. ప్రథమంగా జీవకణాల పరీక్షకు ఎనిలీన్ రంగులను (aniline dyes) ఉపయోగించింది కోచ్. మొదటగా సూక్ష్మ జీవులను పెంచేపద్ధతులను (culture methods) అమలులోకి తెచ్చింది కోచ్. బెర్లిన్ యూనివర్సిటీలో ప్రొఫెసరుగావుండే కోచ్. అంటు వ్యాధుల ఇన్‌స్టిట్యూట్‌కు డైరెక్టరయ్యాడు. ఆ ఇన్‌స్టిట్యూట్ ప్రత్యేకంగా కోచ్ పరిశోధనల కోసం కట్టబడింది. 1890 లో క్షయకారకమైన సూక్ష్మజీవి నుండి ట్యూబర్‌క్లిన్ (Tuberclin) అనే ప్రోటీన్ పదార్థాన్ని తీసి గినిపిగ్గులమీద ప్రయోగాలు చేశాడు. దానిని మనుషుల క్షయవ్యాధి చికిత్సకు వాడవచ్చునని అనుకున్నాడు. వార్త వినిదాకర్తు. వేలాదిరోగులు ఇన్‌స్టిట్యూట్ చుట్టూ చేరారు. ట్యూబర్‌క్లిన్ చికిత్సకు పనికిరాలేదు సరికదా కొందరిలో వ్యాధి ఎక్కువైంది. జయమే తప్ప అపజయమంటూ ఎరగని కోచ్‌కు ఇది తీవ్రాఘాతమైంది. ఇహ ఇక్కడవుండలేక పదవికి రాజీనామా ఇచ్చి దేశం విడిచి పెట్టాడు.

*(ఇంకా వుంది)*



ఉత్తర అమెరికాలో అన్ని రాష్ట్రములకు
వెళుతున్న ఏకైక తెలుగు మాసపత్రిక
"తెలుగు జ్యోతి".

MURTHY V. MUKKAVALLI

Certified Public Accountant

offers

Professional Services In :

* Taxation *
* Auditing *
* Budgeting *
* Accounting *
* Cash Management *
* Financial Planning *

97-25, 64th Avenue
Rego Park, N.Y. 11374.

Bus : (718)830-9221
Res : (718)544-4043

**Sari Emporium**

A UNIQUE SARI AND FABRIC STORE

SERVING CENTRAL NEW JERESEY

KIND OF A STORE
YOU HAVE BEEN WAITING FOR
WHERE QUALITY COSTS LESS

§§§§§ GRAND DIWALI SALE §§§§§
is going on/save
upto 40%

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
(201) 283-4768
¶ Exit 131 off Garden State Parkway
- Take left at the exit. Then
Sharp left - Right at next light.

# బి.వి. పట్టాభిరామ్ మాయా వినోదం

## వింత బంతి మాజిక్కు

సాధారణంగా పక్షులచే పలికించవచ్చు, జంతువులచే చెప్పినట్లు చేయించవచ్చు. కానీ పిల్లలు ఆడుకునే జీవంలేని బంతి చెప్పినమాట వింటుందంటే ఆశ్చర్యంగానే ఉంటుంది. కానీ ఇది మేజిక్‌లో సాధ్యమవుతుంది. మెజీషియన్ ఒక మామూలు పిల్లలు ఆడుకునే బంతిని, ఒక మీటరు పొడుగువున్న తాడుని ముందుగా ప్రేక్షకులకు చూపిస్తాడు. ఆ బంతికి పై నుండి క్రిందదాకా ఒక రంధ్రం ఉంటుంది. ఈ తాడు ఒక చివరి భాగాన్ని ఆ రంధ్రంగుండా పోనిచ్చి, దానిని ఎడమచేతితో పట్టుకొని రెండవ చివరను కుడిచేత్తో పట్టుకుంటాడు. అంటే ఇపుడు బంతి ఆ తాడుమీద ఆధారపడి వుంది. పిదప కుడిచేతిని తాడుతోసహా పైకెత్తుతాడు. వెంటనే బంతి క్రిందకి వస్తుంది. అదే విధముగా ఎడమచెయ్యి పై కెత్తినపుడు బంతి క్రిందకు వస్తుంది. ఈ విధముగా ఆ బంతిని పై నుంచి క్రిందకు నాలుగైదుసార్లు తిప్పి ప్రేక్షకులకు ఇందులో ఏ మర్మమూ లేదని రుజువుచేసి ఇపుడు కుడిచేయిని పైకి ఎత్తుతాడు. మామూలుగా బంతి క్రిందకు వస్తూండగా అతను "స్టాప్" అంటాడు. వెంటనే బంతి క్రిందకు వస్తూ మధ్యలో ఆగిపోతుంది. ప్రేక్షకులకు ఎంతో ఆశ్చర్యం కలుగుతుంది. మళ్ళీ 'ప్రొసీడ్' అనగానే క్రిందకు దిగుతుంది. అదే ప్రకారంగా మెజీషియన్ ఆజ్ఞానుసారం ఆగమన్నప్పుడు ఆగి, దిగమన్నప్పుడు దిగి, ప్రేక్షకులకు సంతోషాన్ని కలుగచేస్తుంది. ఒకవేళ ప్రేక్షకులు ఇది చేద్దామని ప్రయత్నిస్తే మాత్రం విఫలులౌతారు.



ఇందులో ముఖ్య పాత్ర వహించి అమాయకంగా కనబడే ఈ బంతి, నిజంగా మామూలు బంతి కాదు. అది ఒక చెక్కతో చేసిన బంతి. రహస్యం అంతా ఇందులోనే వుంది. ఇది మీరుకూడా చేయించుకోవచ్చు. ఇందులో ఉండే రంధ్రం మామూలుగా పై నుండి క్రిందకు తిన్నగా ఉండదు. కొద్దిగా వక్రంగా ఉంటుంది. కాని పై రంధ్రం, కింద రంధ్రం యొక్క చివరలు చూస్తే రంధ్రము తిన్నగా ఉన్నట్లుగా కనబడుతుంది. కానీ మధ్యలో చిన్న వంపు ఉంటుంది. అది పైకి కనబడదు.

ఈ విధంగా చేసిన బంతికి అందంగా రంగులువేసి దానిలో తాడును దూర్చి రెండు చేతులతో రెండు చివరలా పట్టుకొని మీరు మామూలుగా బంతిని పై నుండి క్రిందకు ప్రయాణం చేయించవచ్చు. మీరు 'స్టాప్' అన్నప్పుడు మాత్రం మీ చేతిలోనున్న తాడు చివరలను 'బిగువు' చెయ్యండి. వెంటనే బంతి ఎక్కడ వున్నది అక్కడ ఆగిపోతుంది. బంతిలోనున్న వంపువలన ఇలా ఆగిపోతుంది. మళ్ళీ 'ప్రొసీడ్' అన్నప్పుడు తాడు చివరలను మామూలుగా వదులుగా పట్టుకుంటే బంతి క్రిందకు వచ్చేస్తుంది.

## 1987లో పండుగలు

**జనవరి**
10. వైకుంఠ ఏకాదశి
13 భోగి
14 మకర సంక్రాంతి
15 కనుమ పండుగ
26 రిపబ్లిక్ డే
11 ఉషా కార్తె
24 శ్రవణ కార్తె

**ఫిబ్రవరి**
5 రథసప్తమి
6 ధనిష్ఠ కార్తె
26 మహాశివరాత్రి
19 శతతార కార్తె

**మార్చి**
4 పూ.భా. కార్తె
15 హోలీ
18 ఉ.భా. కార్తె
27 గుడ్ ఫ్రైడే
30 ఉగాది
31 రేవతి కార్తె

**ఏప్రిల్**
7 శ్రీరామనవమి
14 అశ్విని కార్తె
27 భరణి కార్తె

**మే**
11 కృత్తిక కార్తె
12 నృసింహ జయంతి
13 బుద్ధ పూర్ణిమ
25 రోహిణి కార్తె
30 ఇదుల్ ఫిత్తర్

**జూన్**
8 మృగశిర కార్తె
22 ఆరుద్ర కార్తె

**జులై**
6 పునర్వసు కార్తె
11 గురుపూర్ణిమ
20 పుష్యమి కార్తె

**ఆగస్టు**
3 ఆశ్లేష కార్తె
4 బక్రీదు
7 వరలక్ష్మి వ్రతం
15 స్వాతంత్ర్య దినం
16 కృష్ణాష్టమి
28 వినాయక చవితి
29 ఋషి పంచమి
31 పుబ్బ కార్తె

**సెప్టెంబరు**
5 మొహర్రం
8 మహాలయ పక్షం
13 ఉత్తర కార్తె
24 నవరాత్రారంభం
27 హస్త కార్తె
30 సరస్వతీ పూజ
30 దుర్గాష్టమి

**అక్టోబరు**
1 మహానవమి
2 విజయదశమి
11 చిత్త కార్తె
21 నరక చతుర్దశి
22 దీపావళి
24 స్వాతి కార్తె

**నవంబరు**
7. విశాఖ కార్తె
20 అనూరాధ కార్తె
26 సుబ్రహ్మణ్య షష్ఠి

**డిసెంబరు**
16. మూల కార్తె
25 క్రిస్టమస్
29 పూ.షా. కార్తె
30 వైకుంఠ ఏకాదశి.




**Dama Venkaiah**
**140-14 Laburnum Ave.**
**Flushing, NY 11355**
**718/762-7173**

Northwestern Mutual Life
The Quiet Company

Satisfied with your IRA Return?
NML ONE FUND a mixture of Stocks, Bonds and Money Market portfolios earned 22.5% in 1985, 69.4% in 4 years.

When is your C.D. maturing next?

Instead of renewing at 7 to 10% Taxable Interest consider NML Single Premium Taxdeferred Annuity and earn over 10%. Invest 10,000 today and get over

| | | | |
|---|---|---|---|
| 15300 | in | 5 | years |
| 25400 | | 10 | years |
| 42000 | | 15 | years |
| 69100 | | 20 | years |

1) Your money available to you anytime tax free
2) Bonus Life Insurance between 60,000 and 150,000.

FOR TAX SEMINARS

CONSULT / Call
Mr. DAMA.

xxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxx
I R A, KEOUGH, and Deffered Annuities
Deductable Business Expense policies
Personal Disability Income Insurance
Life Insurance paid up in 6 to 9 years
Corporate/Partnership Pension plans
Corporate/Partnership Buy-Sell plans
xxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxx

# మళ్ళీ చెప్పిన కథలు

రావి కొండలరావు

## కట్టెలు కొట్టువాడు - గొడ్డలీ

క్రూరమృగ సంచారంఅడ్డే లేని ఒక 'అమాయకపు' అడవికి పలకల కలపయ్య అనే తిరకాసు నామంగల ఒక కట్టెల కొట్టువాడు నిత్యం వెళుతూ వుండేవాడు. అతనక్కడ కట్టెలు కొట్టువాడు. అది అతని జీవనోపాధి. కలపయ్య ఓ రోజు గొడ్డలికి బాగా పానబట్టి, అడవిలోని ఓ చెట్టు నరికి, పోగుపెట్టాడు. పక్కనే చిన్న నది వుంది. నది పక్కనే ఒక చెట్టు సొగసుగా వున్న ఆడపిల్లలా ముచ్చటగా కనిపించింది. దాని తల కాస్తా నరికేసి, మొండాన్ని ముక్కలు చేసేస్తే ఆ రోజుకా లాభం చాలనుకున్నాడు ఆనందంగా. చెట్టు పైకెక్కి, గొడ్డలి పైకెత్తి కొమ్మమీద ఓ వేటు వేసేంతలో గొడ్డలి చెయ్యి జారి నదిలో పడిపోయింది! కలపయ్యకి జీవనోపాధే చెయ్యి జారిపోయింది! కంగారుగా చెట్టు దిగి చూశాడు. గొడ్డలి ఎంత లోతుకి మునిగిపోయిందో గాని. నీడా జాడా కనిపించలేదు. కలపయ్యకి ఈత చెట్లు కొట్టడం తెలుసుగాని. ఈత కొట్టడం మాత్రం తెలీదు. చేసేదిలేక. "గొడ్డలో గొడ్డలో" మంటూ నీటి ఒడ్డున చతికిలబడి విలపించడం ఆరంభించాడు. అతని దీనావస్థకి అడవిలో వున్న ఏ చెట్టు జాలిచూపలేదు సరికదా, తమప్రాణాలు తీసే గొడ్డలి నీళ్ల పాలయినందుకు సంతోషించాయి. చివరికి కలపయ్య మీద ఆ నదీమతల్లి జాలిపడింది. ఆ నదిలోంచి జలదేవత పైకి లేచి. "పాపం. నీ గొడ్డలి నీట పడిపోయిందిగదూ" అంది జాలిగా. అవునన్నాడు కలపయ్య ఆత్రుతగా. జలదేవత నీటమునిగి ఒకబంగారు గొడ్డలి తీసి "ఇదేనా నీది" అని అడిగింది. కాదు కాదన్నాడు కలపయ్య. మళ్ళీ మునిగి ఈసారి వెండిగొడ్డలి తీసి "ఇది నీదా!" అంది. అదీ కాదన్నాడు కలపయ్య. ముచ్చి మూడుసార్లు మునిగి ఇనప గొడ్డలి తీసి "ఇది నీదా!" అని అడిగింది. "అవును అవును. అదే నాది." అన్నాడు అతను చేతులు సంతోషంగా చాచుతూ.

"కలపయ్యా! నువ్వు సత్యసంధుడివి. నిజాయితీ పరుడివేగాని. దురాశాపరుడివి కావు. నీ నిజాయితీకి మెచ్చాను. నీ గొడ్డలితో పాటు. ఈ బంగారు గొడ్డలి. వెండి గొడ్డలి కూడా తీసుకో." అని మూడూ ఇచ్చేసింది. కలపయ్య మహదానందంతో మూడు గొడ్డళ్లూ అందుకుని. ఆమెకి కృతజ్ఞతలు చెప్పేలోపలే జలదేవత నీట మునిగి అంతర్ధానమైపోయింది.

"ఆహా! ఏమి నా అదృష్టం" అనుకున్నాడు కలపయ్య. మూడు గొడ్డళ్లూ మోసుకుని ఇంటికిపోతూ. కలపయ్య ఇంటి పక్కనే ఇనుగయ్య అని ఒకడున్నాడు. అతనూ కట్టెలుకొట్టుకునేబతుకుతాడు. ఇంటికి వెళ్తూనే కలపయ్య అతనికీ అతని భార్యకీ తన భార్యకీ అందరికీ ఆ గొడ్డళ్లు చూపించి, జరిగినదంతా చెప్పాడు. పైకి సంతోషించినట్టు కనిపించినా, ఇనుగయ్యలో ఇనుమంత



ఈర్ష్య కలిగింది. ఈర్ష్యతోపాటు ఆశా కలిగింది. తనకి మాత్రం జలదేవత కనిపించదా! తను మాత్రం అలా తెచ్చుకోలేడా!- అనుకున్నాడు.

మర్నాడు తెల్లవారుతూనే ఇనుగయ్య గొడ్డలి తీసుకుని నది ఒడ్డుకివెళ్ళి కలపయ్య చెప్పిన స్థలంలో నిలబడి. అటూ. ఇటూ చూసి. గొడ్డలి నీళ్ళలో విసిరేసి ఏడుస్తూ కూచున్నాడు కాస్సేపటికి జలదేవత పైకి లేచి. ఎందుకేడుస్తున్నావని అడగడం. ఇనుగయ్య గొడ్డలి నీళ్లలో పడిపోయినట్టుగా చెప్పడం, జలదేవత నీటమునిగి బంగారు గొడ్డలి తియ్యడం జరిగాయి. "ఈ గొడ్డలి నీదేనా!" అని అడిగిందిఆమె ఇనుగయ్య కళ్లు మెరిసిపోయాయి. తళతళా వెలిగిపోతున్న ఆ గొడ్డలి చూసి. చెప్పాల్సిన మాట మరిచిపోయి. "అవును అది ... నాదే....నాదే!" అన్నాడు చేతులు సాధ్యమైనంత దూరానికి చాచి. "ఆగు ఇది నీది కాదు. నువ్వు అబద్ధాలకోరువు- ఆశపోతువు. వెళ్ళు నీకే గొడ్డలీ ఇవ్వను-వెళ్ళు" అని జలదేవత కోపంగా మునిగి మాయమైపోయింది. ఇనుగయ్య నిరాశపడిపోయాడు. పోన్లే పోతే పోయింది నా గొడ్డలి నాకు దక్కితే చాలు అని గజ ఈతగాడు గనక నదిలో దూకి తనగొడ్డలి వెతికి తీసుకుని జలదేవత కంట పడకుండా ఇంటికి పారిపోయాడు.

ముచ్చటగా మూడు గొడ్డళ్లనీ తీసుకుని. హాయిగా పాటలు పాడుతూ. కలపయ్య అడవికి వచ్చాడు. "ఛీ! నిక్షేపంలాంటి బంగారం. వెండి గొడ్డళ్లుండగా, ఇంకా ఈ ఇనప గొడ్డలెందుకు! ఛీ!" అని నిత్యం తన జీవనోపాధికి సహాయపడిన ఇనప గొడ్డల్ని నీళ్లలో పారేసి. బంగారు గొడ్డలితో కలప కొట్టడం ఆరంభించాడు. ఊహూఁ.... కలప తెగలేదు! వెండి దాంతో ప్రయత్నించాడు. అదీ లాభంలేకపోయింది. "కలప కొట్టడానికి ఇనప గొడ్డలే కావాలిగాని. బంగారు గొడ్డలి పనికి రాదు. ఇనుము చెయ్యవలసింది ఇనుమే చెయ్యాలి. బంగారం చెయ్యాల్సింది బంగారమే చెయ్యాలి. హుఁ!" అనుకుని విచారిస్తూ ఇంటిదారి పట్టాడు. ఈ సారి మళ్ళీ గొడ్డలికోసం కూచుని ఏడవకుండా.

ఆ రాత్రి అతనూ భార్యా ఆలోచించుకున్నారు. ఈ బంగారు గొడ్డల్నీ. వెండి గొడ్డల్నీ కరిగించేసి నగా నట్రా చేయించుకుందామనీ, కొంత డబ్బుతో ఇనుప గొడ్డళ్ళు ఓ రెండు కొనుక్కుందామనీ ఆలోచించుకుంటూ నిద్రపోయారు. తెల్లవారే సరికి ఇద్దరూ గొల్లుమన్నారు! బంగారు. వెండి గొడ్డళ్లు రెండూ కనిపించలేదు! ఏ అర్ధరాత్రో దొంగలుపడి దోచేసుకున్నారు. కలపయ్య అరుగుమీద కూచుని లబోదిబో మంటూ వుండగా. తన గొడ్డలి భుజానవేసుకుని అడవికిపోతున్న ఇనుగయ్య కనిపించాడు "చూశావా! ఇనుగయ్యా! బంగారం లేదు. వెండీ లేదు. ఆఖరికి నా గొడ్డలి కూడా నాకు దక్కలేదు. నా నిజాయితీకి విలువా లేదు నిలకడా లేదు." అని భోరుమన్నాడు. అయితే తమ ఇద్దరిలో దురాశాపరుడెవరో. కానివాడెవరో ఎంత ఆలోచించినా అర్థంకాలేదు ఇనుగయ్యకి!

రోగి : కడుపునొప్పితో చచ్చిపోతున్నాను డాక్టరు గారూ!

డాక్టర్ : ఏం తిన్నావ్?

రోగి : మజ్జిగన్నం తినడంతోనే వచ్చిందండి బాబయ్యా! అసలు విందుకు పిలిస్తే వెళ్ళానండీ. పది గారెలు. పది అరిసెలు. రెండు పట్లు పులిహోర. పప్పుకూర. పులుసు. చారు అన్నీ తిన్నానండీ. ఏమీ అనిపించలేదండి. ఆఖర్ని మజ్జిగన్నం తింటుంటే వచ్చిందండీ సార్.




Century 21

REALTOR® MLS

ANN CAIAZZO REALTY, INC.
623 Georges Road
North Brunswick, New Jersey 08902
Business (201) 246-2220
Residence (201) 297-7422

FOR YOUR EVERY REAL ESTATE NEED

- Buying a home
- Selling a home
- Commercial and Investment property
- Relocation assistance

MURALI B. MANIKONDA
Sales Associate

*Each Office is Independently Owned and Operated*

## స్నేహమంటే .....

సృష్టిలో తీయనిది స్నేహం. మనిషికి శారీరికంగానూ, మానసికంగానూ తోడు అవసరం. మనిషికి మనిషి అండ అన్ని సమయములలోనూ అవసరమే. కొందరితో స్నేహం అనునది ఎంతో ఆనందాన్ని, ప్రశాంతిని ఇస్తుంది. అలాంటి వారితో కొన్ని నిముషములు మాటలాడగల్గినా, కనీసం కొన్ని క్షణాలసేపు సామీప్యమున వున్నా, మహదానందంగా వుంటుంది. అలాంటివారు కలిసి మెలిసి వుండగలిగేది సంఘం. అందుకే అంటారు మానవుడు సంఘజీవి యని. సంఘంలో ఐకమత్యం ఎంతో అవసరం. "ఐకమత్యమే మహాబలం" అన్నది మనం ఎప్పుడో చదువుకున్న నీతి. మనిషికి స్నేహం కూడా ఎన్నో సమయాలలో మనోబలము నిస్తుంది. స్నేహాన్ని లతలాగా పోల్చారు మన పెద్దలు. స్నేహం అనేది లతలాగా సాగిపోతూ పెనవేసుక పోవాలనే ఉద్దేశ్యం. అదే బిగిస్తే, పందిరి వేస్తే పెద్దదవుతుంది. కృష్ణుడికి, కుచేలుడు ఎన్ని సంవత్సరముల తరువాత కనిపించినా, పెద్దా, చిన్నా, గొప్ప, బీద తారతమ్యం లేకుండా కలిసిపోయి, స్నేహంలో వుండే మార్దవాన్ని, గొప్పతనాన్ని తెలియజేశారు ఈ చిన్ననాటి స్నేహితులు. మనిషికి సంఘం, స్నేహం, ఐకమత్యం ధైర్యాన్ని, శక్తిని, ప్రశాంతిని ప్రసాదిస్తుంది. అందుకోసం ప్రయత్నించాలి. పందిరి వేసుకోగలగాలి.

— శ్రీమతి రాణి సాంబరావు
FLUSHING, NEWYORK

## నీ మోముల – ఈ వేళ – కిరణ్మయి
JERSEY CITY, NJ

అనురాగం వెల్లివిరిసే హృదయముతో - నన్ను
ఆరాధిస్తూ - పలుకరిస్తూ
ఆనందాన్ని సంధించే సరణి నవలోకిస్తూ
వికసించిన అందాల కలువను
వీక్షించి పులకించే చల్లని వెన్నెల రేని
చందాన నా హృదయం సర్వం
స్పందిస్తున్నది ఎందుకు? ఎందుకు??
నయనాల అశ్రులు సుళ్ళు తిరిగే వేళ
నా కలం కదలక నిల్చినట్టి ఈ వేళ
గుండె దిటవు చేసుకొని
కొంచెం ఊపిరి పీల్చుకొని
కలాన్ని ముందుకు నడిపిస్తున్నాను - ఈ
కవితను నీ కందిస్తున్నాను.

ఒకడు తన గుర్రాన్ని పశువుల డాక్టర్ వద్దకు తీసుకెళ్ళి "అయ్యా, ఇది కొన్నిదినాలు కుంటుతూ నడుస్తుంది. కొన్ని దినాలు చక్కగా నడుస్తుంది. నన్నేం చేయమంటారో చెప్పండి" అని అడిగాడు.

డాక్టరు గుర్రాన్ని పరీక్షించి "మళ్ళీసారి ఎప్పుడు చక్కగా నడుస్తుందో అప్పుడు అమ్మేసెయ్యి" అని సలహా చెప్పాడు.

ఓ ఇల్లాలు పక్కింటావిడతో "మేము పచ్చగా ఉండటం చూసి ఓర్వలేక పోయారు వెధవలు...." అంటూ చెప్పింది.

ఆ పక్కింటావిడ "అదేమిటమ్మ విడ్డూరం నువ్వు నలుపు. మీ ఆయన నలుపు. మీ పిల్లలు కూడా నలుపు. అటువంటి మీరు పచ్చగా ఉండటం ఏమిటి" అంది ఆశ్చర్యంగా.

718-899-5959

OPEN SEVEN DAYS A WEEK

# ALI ENTERPRISES

# AUDIO VIDEO OUTLET, INC.

**73-08 37TH AVENUE, JACKSON HTS. NY 11372**

**TV'S, VCR'S, MAJOR APPLIANCES, ETC. (110-220 VOLTS)**

**RETAIL . WHOLESALE . EXPORT**

**MAIL ORDERS EXECUTED PROMPTLY**

BIGGEST EXPORTER OF 220 VOLTS APPLIANCES TO INDIA

SPECIAL DISCOUNTS FOR TFAS MEMBERS

# ఓ'కప్పు కాఫీ

చాలా కాలం తరవాత ఒక గౌరవనీయుడైన మిత్రుడిని కలుసుకోవడం జరిగింది. ఆయన నాకు చాలా అభిమాని. చదువుకున్నవాడు.

"బాగున్నారా మూర్తిగారూ!" అన్నాను ఆప్యాయంగా.

ఆయన కొంచెం ముభావంగా "ఆఁ ఆఁ!" అన్నారు.

అక్కడ ఒక సాహిత్య సభ జరుగుతోంది. పాతిక మందికి తక్కువ లేకుండా జనం వున్నారు.

"ఏమిటి విశేషాలూ! ఈ మధ్య మీ రచనలు చూడలేదు. మీ కవిత్వం ఏ పత్రికకీ పంపడంలేదా?" అన్నాను.

ఆయన చుట్టూ చూస్తున్నారు. ఏకాక్షర భాషలో జవాబు యిస్తున్నారు. ముఖంలో ఇబ్బందీ, కొంచెం కోపమూను.

నావల్ల ఏమి పొరపాటు జరిగిందోనని ఆలోచించేను. ఆయనని కలిసి సంవత్సరం అయింది. కిందటి సారి ఇలాగే ఒక సాహిత్య సభలో కలిసి చాలాసేపు సరదాగా మాట్లాడుకున్నాము. అంచేత ఆయన విషయంలో నేను పొరపాటు ఏదీ చేసే అవకాశం లేనే లేదు.

ఇలాగ ఆలోచిస్తూంటే మరొకరు వొచ్చి ఆయనని, "డాక్టరుగారూ! చిరకాల దర్శనం!" అంటూ పలకరించేరు. మూర్తిగారి ముఖం ఒక్కసారి వెలిగింది. ఆ పలకరించినాయన ఒకప్పుడు ఆయనకి విరోధి అని నాకు జ్ఞాపకం వొచ్చింది. కాని ఈ డాక్టరుగారు బిరుదేమిటి? కిందటి సారికి ఈయన మామూలుగానే వుండేవాడే? లాటి ప్రశ్నలు మనసులోకి వొచ్చాయి.

ఆ వొచ్చినాయన మరొకరిని పిలిచి, "వీరు కళాప్రపూర్ణ డాక్టర్ ఫలానా ఫలానాగారు" అంటూ పరిచయం చెయ్యడంతో డాక్టర్‌గారి ముఖం ఇంకా వెలిగిపోయింది. ఆయన మెలికలు తిరిగిపోయి, "వొద్దు వొద్దు! నా బిరుదులన్నీ వల్లిస్తూ కూర్చుంటే మనం ఇంటికెళ్లే సమయం దగ్గర పడుతుంది" అని చలోక్తి విసిరి ఆత్మానందంతో పెద్ద నవ్వు నవ్వేడు. ఆయనకి అంతకు ముందు సోమలింగపాలెంలో కవిసార్వభౌమ

## డాక్టర్ కాళిదాసు

బిరుదమూ, గొల్లపల్లిలో కవిచంద్ర బిరుదమూ ఇచ్చిన సంగతి జ్ఞాపకం వొచ్చింది. అవికాక చిల్లరమల్లర బిరుదులు ఆయనకి వొచ్చే ఉంటాయి. కవిసమ్రాట్, కవిసింహ లాటివి. శాలువాలు కప్పినా, మానినా ఒక బిరుదు ఇవ్వడంలో సుళువులు చాలా



ఉన్నాయి. గావంచాలలాటి శాలువాకి అయినా డబ్బు అవుతుందికాని బిరుదుకి అవదు. అది అమూల్యం.

నేను చేసిన పొరపాటు తెలుసుకున్నాను.

అక్కడనించి ఆయన పేరు వొదిలేసి డాక్టర్ అని పిలవడం మొదలుపెట్టేను. పాత బిరుదులు కూడా ఉపయోగించాను. ఆయన సంతోషానికి హద్దుల్లేవు.

పూర్వం మెడిసిన్ చదివో, లేక రిసెర్చి చేసో ఈ డాక్టరేట్ బిరుదులు సంపాదించుకునేవారు. ఇప్పుడు ఇన్‌స్టంట్ కాఫీ లాగ దగ్గరి తోవల్లో నెలరోజులు కూడా శ్రమపడకుండానే కళాప్రపూర్ణ, డాక్టరేట్ బిరుదులు ఇస్తున్నారు. వార్తాపత్రికలు కూడా స్థలాభావంచేత ఈ బిరుదుల గ్రహీతల పూర్తి లిస్టులు ఇవ్వడం లేదు. అంచేత ఇటుపైని కొంత జాగ్రత్తగా వుండాలని నిర్ణయం చేసుకున్నాను.

కాని నాకు కొన్ని అనుమానాలు రావడం మానలేదు.

పోతనగారికీ, శ్రీనాథుడికీ, తిక్కనాది కవులకీ ఈ డాక్టర్ బిరుదు చేరిస్తే ఎలా వుంటుంది.

ఈ గౌరవ పట్టా రాగానే అప్పటిదాకా లేకపోయినా లెటర్ హెడ్‌లు వేసుకోవడమూ, ఇంటి బయట ఒక బల్లమీద పేరు రాయించుకోడమూ జరుగుతుంది కదా! డాక్టరేమోనని ఎవరైనా ఆ సమయంలో తలుపుకొడితే ఎలా ఉంటుంది? పి.హెచ్.డి. అని కూడా రాసుకుంటే పరవాలేదు కాని ఆ భేదం తెలిసినవారు ఎక్కువ ఉండరుకదా!

**BE ACTIVE..**

# శ్రీహర్ష

## బోనస్

డాక్టర్ రావు, డాక్టర్ మూర్తి, డాక్టర్ రాజుగార్లు మాట్లాడుకుంటూంటే అక్కడే హఠాత్తుగా ఒకాయన కొలాప్స్ అయిపోయాడు. కాని అతనికి మెడికల్ సహాయం దొరకలేదు. మరి రావుగారు వెటరినరీ సర్జన్; మూర్తిగారు కళాప్రపూర్ణ; రాజుగారు ఫిలాసఫీలో డాక్టరు.



సంక్రాంతి రథం

SIRISHA GOLTHI (16YRS)
PASSAIC, NJ.


We bring you 78 years of service.
Dedication and Experience...
...We bring you our image —

We bring you the experience and growth of 78 years of Banking Services.

The image that is solid, sincere and diversified with worldwide network of 60 Overseas branches/offices located over 14 countires spread out all over the continents. We have a wide network of about 1900 branches all over India.

The bank has thus over the years acquired an excellent national standing and an International status. We believe our success and image speaks for itself.

Services:
1. Deposits at Competitive Rates
2. Financing of International Trade
3. Foreign Exchange
4. Remittances to India and Other Countries.

Please call for further information:

Bank of Baroda
(A Govt. of India Undertaking)

One Park Ave., New York, New York 10016
Phone: (212)578-4550

Member FDIC

YOUTH FORUM

ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS.

K.V.RAO.

1. Yes ! the heart takes plenty of'rest'. At the normal rate of 72 beats per minute (i.e., a beat every 0.8 sec), it contracts for 2/5ths of the time and relaxes 3/5ths of the time. This is much more when you are relaxing or resting.
2. There are "207 plus" bones, although in some persons, it could be less, if the coccyx (the tip of spine) has less than 5 bones. It is said as "207+" because, many of us develop one or more sesamoid bones in our hands and feet as age advances. In a way, sesamoid bones are not true bones since they do not develop from cartillage.
3. By far the commonest cause of deafness, is wax in ears. Next commonest - infections.
4. Believe it or not, ears and nose, being cartillagenous till the end, can grow ! Deposition of calcium and hardening of ears takes place in some diseases. (eg : Addison's)
5. Liver and posterior part of the pituritary gland are documented to have both arterial and venous bllod supplies. Parts of other endocrine glands are also thought to have both arterial and venuos blood supplies, but not documented.
6. Every organ/tissue gets bllod supply in the 'beginning', although some lose their blood supply in adulthoood. Hair follicle continues to get blood, while hair has none; nail-bed gets blood supply, but not the nail; lens and cornea of the eye do have blood supply before birth, but not after birth; some parts of the articular cartillage of the joints do not get any blood - they get their oxygen from the joint fluid.
7. Liver, which is about 2½-3kgs in an avg 75 kgs person. Brain is the second heaviest.
8. Phocomelia means abscence of a limb either fully or in part at birth.
9. I am sure you know these : The 5 sensations are : touch, taste, visison, hearing and smell. Sixth sense ? Well ! That's phantomised gut feeling !
10. The height of a person is almost always longer than his arm span, except in certain races, and in few diseases like Marfan's syndrome.
11. We are all blessed with 2 kidneys; and actually we need 1/10th of ONE kidney for normal survival ! In certain disease like chronic nephritis, both the kidneys become so much diseased that not even 10% of one kidney is functioning good - and it is at this time, they need dialysis or kidney transplant. For the same reason, a normal healthy person can always 'donate' one of his kidneys safely !
12. Kidneys are in the'back' part of the body, near the spine. Although the left is slightly at a higher level than the right, both are opposite the last 3 ribs. The navel is approximately at the level of 1st lumbar vertebra (in fat persons, it is at a much lower level, unless surgically corrected) and so the kidneys are at a higher level.
13. Instincts are those with which man is born. These do not require any'teachers'. Others can guide to do these instinctive things better and so also man's superior and intelligent thinking. The instincts are : Sucking, swallowing and eating - is one group; Discarding the wastes of the body, is anothr group; walking, running, swimming etc is another group; defence and offence for survival is another group; taking rest and sleeping is another group; sexual instincts and propagation of species is another group. One can control any or all of these, but perhaps not for ever !
14. Amongst all known disabilities - cardiac,respiratory, neurological, mental and orthopedic ones, the worst is the orthopedic one - person is in constant pain !
15. People live longest in Iceland and in Japan, according to the latest statistics. In USA, they live longest in Hawaii and shortest in Washington DC.
16. Appendix.
17. By far the commonest joint effected is the knee joint (because it is the most frequently injured joint in childhood and arthritis develops in 'injured' joints more easily; and also 'wear and tear' in a heavy set person, makes it more suceptable).
18. This is a tricky question.The actual brain cells, called neurons, do not proliferate after birth ! The connective tissue of the brain, can grow uptocertain age. The skull attains 90 to 95% of adult size by the age of 7-8 years ! In oterh words, unlike other tissues, like heart, lungs, bones, it does not grow upto 18 years.
19. None ! All could start and become worse silently. That's why one should have check up !
20. Even now, infections are the commonest cause of death in India at all ages!

# WE GO HOME EVERY DAY.

When you want to go home to India you naturally think of Air-India. We go home every day. We depart every night from New York to London and India. We have the fastest flights, too.

What's more, you'll feel at home the moment you board an Air-India flight. We have Indian flight attendants. We have four channels of Indian music. We provide you with the latest Indian movies. And we offer you the authenticity of vegetarian and non-vegetarian Indian cuisine. And western cuisine, too.

There's no place like home. And no airline like Air-India.

Come home with us. We're your airline.




एअर-इंडिया

**AIR-INDIA**

**WE'RE YOUR AIRLINE**

For arrival and departure information 718-632-0100
TOLL FREE RESERVATIONS
Continental U.S. 800-223-7776; New York City 212-751-6200 • For Reservation Cancellations-212-751-8398

# SAPNA SAREES & APPLIANCES

ONE STOP SHOPPING



FOR YOUR NEEDS

**LOW, LOW PRICES ON**

**110–220 Volts**
**Electrical &**
**Electronic Appliances**

అందమైన చీరలు
సరసమైన ధరలు

**Watches**
**Cameras**
**Vedeos • TV's**
**Luggages**
**Pens, etc.**

*Mail Orders Accepted.*

**★ ★ 116 East 28TH Street ★ ★**

(Between Park & Lexington Avenues)

New York, NY 10016

**Tel: (212) 689–6182**

# Sam and Raj Appliance Discount Center

## KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN
WATCHES—UP TO 45% OFF

•

LARGE SELECTION OF SONY TV'S

•

STEREO

•

LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS

•

MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES

•

ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES

•

LARGE SELECTION OF CAMERA, V.C.R.'s & COM CORDERS

•

CANON COPIER

•

OPEN 7 DAYS

(718) 651-6969

(718) 446-1004

WE CARRY ALL OF THESE ITEMS — PLUS MUCH MORE
SELECTIONS AT VERY COMPETITIVE SAVINGS!

## 37-08 74th ST., JACKSON HTS., QUEENS

NEW YORK 11372